కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 18, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు



## బాలికలకు ఆత్మరక్షణ..

- మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ
- ప్రభుత్వ పాఠశాల బాలికలకు ఉచిత శిక్షణ తరగతులు
- మూడు నెలల పాటు నిర్వహణ
- సీఎం కప్ పోటీల్లో బాలికల సత్తా



2లో

# కాంగ్రెస్‌లో జోష్



- పెరిగిన బిజెపి బలం.. డీలా పడ్డ కారు
- జగిత్యాలలో కాంగ్రెస్ రెబల్స్ హవా
- ప్రజా పాలనకు మద్దతు ఇచ్చిన ఓటర్లు
- జిల్లాలో 4 మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం
- ఉత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు

కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల ప్రజాపాలనకు మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లు పూర్తి మద్దతు ఇచ్చినట్లు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు చెబుతున్నాయి. జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. జగిత్యాల, ధర్మపురి ,కోరుట్ల, మెట్పల్లి ,నాలుగు మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం చేసుకోగా రాయికల్ ఒక మున్సిపాలిటీ మాత్రం బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. కాగా జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు ఉండగా 94,800 మంది ఓటర్లు ఉన్నారు, అలాగే ధర్మపురి మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా 14035 మంది ఓటర్లు ఉన్నారు,

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

2లో

## దుబ్బరాజన్న ఆలయానికి ఓ పార్టీ జెండాను పోలిన రంగులు

### యాదృచ్ఛికమా లేక పాలకుల ప్రభావమా.. హిందూ సంఘులా ఆగ్రహం.. గత పదకొండు సంవత్సరాల నుండి అవే కలర్ వేస్తున్నట్లు వెల్లడించిన ఆలయ ఈవో అనూష

సారంగాపూర్, ప్రభాత వార్తః మండలంలోని ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం పెంబట్ల శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహా శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని రంగులతో అందగా ముస్తాబు చేశారు. ఆలయానికి వేసిన రంగులను చూసిన భక్తులు హిందూ సంఘాల నాయకులు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త; ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారుహైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఐడిఓసి కార్యాలయం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.



2లో

## ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాలి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి.. ఓటర్ల శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలి.. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

## నిబంధనల ప్రకారం పంచాయతీ పాలన కొనసాగాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

16లో

# కాంగ్రెస్‌లో జోష్

### పెరిగిన బిజెపి బలం.. డీలా పడ్డ కారు

### జగిత్యాలలో కాంగ్రెస్ రెబల్స్ హవా

### ప్రజా పాలనకు మద్దతు ఇచ్చిన ఓటర్లు

### జిల్లాలో 4 మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం

### ఉత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల ప్రజాపాలనకు మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లు పూర్తి మద్దతు ఇచ్చినట్లు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు చెబుతున్నాయి. జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. జగిత్యాల, ధర్మపురి ,కోరుట్ల, మెట్పల్లి ,నాలుగు మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం చేసుకోగా రాయికల్ ఒక మున్సిపాలిటీ మాత్రం బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. కాగా జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు ఉండగా 94,800 మంది ఓటర్లు ఉన్నారు, అలాగే ధర్మపురి మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా 14035 మంది ఓటర్లు ఉన్నారు, అలాగే కోరుట్ల మున్సిపాలిటీలో 33 వార్డులు ఉండగా 63507 మంది ఓటర్లు ఉన్నారు, అలాగే మెట్పల్లి మున్సిపాలిటీలో 26 వార్డులు ఉండగా 46201 మంది ఓటర్లు ఉన్నారు, అలాగే రాయికల్ మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా 13,084 మంది ఓటర్లు ఉన్నారు. కాగా జగిత్యాల జిల్లాలో 136, మున్సిపల్ వార్డులు ఉండగా 2,31 627 మంది ఓటర్లు ఉన్నారు. కాగా మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ 65 వార్డులు గెలుచుకోగా బిజెపి 27 వార్డులు గెలుచుకుంది అలాగే టిఆర్ఎస్ 21 వార్డులు గెలుచుకోగా, కాంగ్రెస్ రెబల్స్ 10 వార్డులు,మరో 21 మంది స్వతంత్రులు గెలుచుకున్నారు అలాగే 2 ఎంఐఎం వాటి చెందిన వారు గెలుపొందారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డులు జగిత్యాలలో 23 వార్డులు మెట్పల్లిలో ఆరు వార్డులు కోరుట్లలో 18 వార్డులు , రాయికల్ 3 వార్డులు, ధర్మపురి మున్సిపాలిటీలో 15 వార్డులలో గెలుపొందారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 65 వార్డులలో కాంగ్రెస్ కౌన్సిలర్లుగా గెలుపొందారు. అలాగే జిల్లాలో బిజెపి పార్టీ తరఫున గెలుపొందిన కౌన్సిలర్లు జగిత్యాలలో 6 వార్డులలో మెట్పల్లిలో 10 వార్డులలో కోరుట్లలో 6 వార్డులలో రాయికల్లో 5 వార్డులలో గెలుపొందారు. అలాగే బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు జగిత్యాలలో 4 వార్డులలో మెట్పల్లిలో 6 వార్డులు కోరుట్లలో 8 వార్డులలో రాయికాల్లో 3 వార్డుల్లో టిఆర్ఎస్ కౌన్సిలర్లు గెలుపొందారు. అలాగే జగిత్యాల జిల్లాలో స్వతంత్రుల గెలుపొందిన వారు జగిత్యాలలో కాంగ్రెస్ రెబల్స్గా 10 వార్డులలో అలాగే జగిత్యాలలో స్వతంత్రులుగా 5 వార్డులలో మెట్పల్లిలో స్వతంత్రులుగా 4 వార్డులలో కోరుట్లలో 1 వార్డులో, రాయికాల్లో 1 వార్డులో మొత్తం 21 మంది గెలుపొందారు. అలాగే జగిత్యాల జిల్లా కేంద్రంలో 2 ఎంఐఎం పార్టీ చెందిన వారు కౌన్సిలర్ల గెలుపొందారు. కాక జగిత్యాల జిల్లాలో మొత్తం 136 వార్డు స్థానాలకు కాంగ్రెస్ పార్టీ 65 బిజెపి 27 బి ఆర్ ఎస్ 21 కాంగ్రెస్ రెబల్స్ 10 , స్వతంత్రులు 11 , ఎంఐఎం పార్టీకి చెందిన 2 కౌన్సిలర్లు గెల్పొందడంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డులు ఎక్కువగా గెలిచాయి. దీంతో రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో ఓటర్లు ఎక్కువ శాతం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకున్నారు , దీంతో జిల్లాలో సుమారు 50 శాతం వార్డుల వరకు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందడంతో పాటు నూతన రేషన్ కార్డులు అందజేయడం తోపాటు, ప్రతి కార్డుదారునికి సన్న బియ్యం ఇవ్వడం, ఉద్యోగాల భర్తీ, ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం వాటి నిర్మాణాలు చేయడం అర్హులైన వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ ఫలాలు అందించడం తదితర పథకాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కని గుర్తించి అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లతో కేటాయింపులో అర్హులైన వారికే అందజేయడంతో పాటు ఎలాంటి అవినీతిని ప్రోత్సహించకుండా అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందు ఉండడంతోనే ఓటర్లు కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి గెలిచిపించుకున్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా బిజెపి జిల్లాలో 27 వార్డులలో గెలుపొందడంతో బిజెపి శ్రేణులలో ఉత్సాహం నెలకొంది జిల్లాలో బిజెపి పార్టీకి కొంత బూస్ట్ ఇచ్చినట్లు కార్యకర్తలతో పాటు నాయకులలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు త్వరలో రాబోయే ఎన్నికలలో బిజెపి బలం ఇంకా పుంజుకునేలా కృషి చేయడానికి సిద్ధపడుతున్నట్లు సమాచారం. జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ 21 వార్డులలో గెలుపొంది కొంతవరకు డీలపడిందని చెప్పవచ్చు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీలో నాయకుల మధ్య భేదాభిప్రాయాలు ఉండడంతోనే జిల్లాలో 21 వార్డుల మాత్రమే గెలుపొందిందని ఐకమత్యంతో అందరు కలిసికట్టుగా పనిచేస్తే ఇంకా ఎక్కువ వార్డులలో గెలుపొందే అవకాశాలు ఉండవచ్చునని బి ఆర్ ఎస్ కార్యకర్తలు పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా జగిత్యాల లో కాంగ్రెస్ రెబల్స్గా పోటీ చేసిన 10 వార్డులలో గెలుపొందారు. అలాగే జిల్లాలో మరో 11 మంది స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందడంతో పార్టీలకతీతంగా వార్డులో పోటీ చేసిన అభ్యర్థులు తమ సేవలను మంచితనాన్ని గుర్తించి ఓటర్లు ఓటు వేయడంతో స్వతంత్రులుగా గెలుపొందారు. అలాగే జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎంఐఎం పార్టీకి చెందిన 8 మంది పోటీ చేయగా 2 వార్డులలో కౌన్సిలర్లుగా గెలుపొందారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ మంది ఓట్లు వేసి సుమారు 50 శాతం పైగా వార్డులలో గెలుపొందడంతో కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం నెలకొనగా, జిల్లాలో బిజెపి బలోపేతం అవుతున్నట్లు తెలియదా బిఆర్ఎస్ మాత్రం డీలపడ్డట్లు ఎంఐఎం రెండు స్థానాలు గెలుపొంది తన ఉనికిని కాపాడుకున్నట్లు జిల్లాలో పలువురు చర్చించుకుంటున్నారు.

# ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాలి

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి.. ఓటర్ల శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలి.. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;** ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారుహైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఐడిఓసి కార్యాలయం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూఅన్ని జిల్లాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రివిజన్ శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను నిర్ధారించి, శాతం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మ్యాపింగ్ సమయంలో తప్పు ఎంట్రీలు, తప్పు లింకింగ్‌లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల సౌలభ్యం కొరకు ˇబుక్ ఎ కాల్ సదుపాయంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఓటరు పేరు సరైన పోలింగ్ స్టేషన్‌కు మ్యాప్ కావడం ప్రజాస్వామ్యానికి కీలకమని, అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 100 శాతం పూర్తయ్యేలా అధికారులందరు సమన్వయం తో పని చేసి ఈ ప్రక్రియను పారదర్శకంగా మరియు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్. లత, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు హకీమ్, తహసీల్దార్ లు , తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బరాజన్న ఆలయానికి ఓ పార్టీ జెండాను పోలిన రంగులు

### యాదృచ్ఛికమా లేక పాలకుల ప్రభావమా

### హిందూ సంఘలా ఆగ్రహం

### గత పదకొండు సంవత్సరాలనుండి అవే

### కలర్ వేస్తున్నట్లు వెల్లడించిన ఆలయ ఈవో అనూష

**సారంగాపూర్, ప్రభాత వార్తః** మండ లంలోని ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం పెంబ ట్ల శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహా శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని రంగులతో అందగా ముస్తాబు చేశారు. ఆలయానికి వేసిన రంగులను చూసిన భక్తులు హిందూ సంఘాల నాయ కులు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. ఓ పార్టీ రంగును పోలిన మూడు రంగులు ఆలయానికి వేయడంపై ఆల యాలను కూడా రాజకీయాలకు వాడు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. స్వామి వారిని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులు ఆలయాని వేసిన రంగ లను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఇదంతా ఆలయ అధికారులకు తెలిసి జరుగు తుందా? లేదా పొరపాటున వేశారని చ ర్చించుకుంటున్నారు. సంబందిత శాఖ అధికారులు స్పందించి ఆలయానికి వేసిన రంగులను తొలగించాలని హిందూ సం ఘాలు, ఆలయానికి రాజకీయ రంగులు వేసి భక్తుల మనోభా వాలను దెబ్బతీసారని ప్రచారం జరుగు తోందని, రంగులు ముఖ్యం కాదనిఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. . ఎండోమెంట్ అధికారులు ఆలయాలకు సంబంధించిన రంగులను వేయకుండా రాజకీయ నాయకుల మెప్పు ల కోసం మూడు రంగులు ఎలా వేశారో తెలియడం లేదన్నారు. సంబంధిత ఆల య అధికారులు వెంటనే స్పందించి ఆల యానికి వేసిన మూడు రంగులను తొల గించి భక్తుల మనోభావాలను దెబ్బతిన కుండా చూడాలన్నారు ఆలయ అభివృద్ధి కృషి చేయాలి ఆలయ కార్యనిర్వహణ అధికారి అనూష దుబ్బ రాజన్న ఆల యానికి కొత్తగా మేం ఎలాంటి రంగులను మార్చి వేయలేదని గత 11 సంవత్సరా లుగా ఆలయానికి ఇదే విధంగా రంగులు వేస్తున్నారని, రంగులతో రాజకీయం చేయడం తగదని ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని అన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అభివృ ద్ధికి ఎన్నో అభవృద్ధి కి చర్యలు తీసుక్తున్నామని అన్నారు కొంతమంది కావాలనే రంగుల పేరుతో దృష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

# బాలికలకు ఆత్మరక్షణ..

### మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ

### ప్రభుత్వ పాఠశాల బాలికలకు ఉచిత శిక్షణ తరగతులు

### మూడు నెలల పాటు నిర్వహణ

### సీఎం కప్ పోటీల్లో బాలికల సత్తా

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త : ఆపద సమయంలో బాలికలు తమను తాము రక్షించుకునేందుకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తరగతులు ఎంతో దోహదపడుతున్నాయి. శత్రువు నుండి బాలికలు ఎలా తప్పించుకోవాలో అనే మెలకువలను ప్రభుత్వ పాఠశాలలో మూడు నెలల పాటు ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర సమగ్ర శిక్షా అధికారులు ఏటా ఖిరాణిలక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షన్‌ఖి పేరుతో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న బాలికలకు మార్షల్ ఆర్ట్స్ లో తరఫీదు ఇప్పిస్తున్నారు. ఇప్పటికేజిల్లా వ్యాప్తంగా పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన సర్కారు బడుల్లో మెలకువలను నేర్పిస్తున్నారు. తాజాగా మిగిలిన పాఠశాలల్లోనూ తర్ఫీదు ఇస్తున్నారు. జనవరి నుంచి మూడు నెలల పాటు ఎంపిక చేసిన పాఠశాలల్లో శిక్షణ ఇచ్చేలా జిల్లా విద్యాశాఖ అధికారులు అర్హులైన శిక్షకులను నియమించారు. జిల్లాలో 103 పాఠశాలల ఎంపి క రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మొత్తం 103 ప్రభుత్వ, ఆదర్శ పాఠశాలలతోపాటు కేజీబీవీల శిక్షణకు ఎంపిక చేశారు. మూడు నెలలపాటు యుద్ధ విద్యల్లో నిపుణులతో బాలికలకు తర్ఫీదు ఇప్పిస్తున్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు నియమించిన శిక్షకులకు నెలకు రూ.5 వేల చొప్పున అందించనున్నారు. సమగ్ర శిక్షా అధికారులు జిల్లాకు రూ.15.45 లక్షల నిధులను సైతం ప్రభుత్వం మంజూరు చేసింది. శిక్షకులు బాలికలకు యుద్ధవిద్యల ద్వారా ఆత్మరక్షణకు ఉపకరించే మెలకువలతో పాటు ఆపద సమయంలో ఎలా రక్షించుకోవాలో టెక్నికులు నేర్పిస్తారు. ఇటీవల సీఎం కప్ పేరిట చేపట్టిన క్రీడ పోటీల్లో ప్రభుత్వ పాఠశాలలో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందిన బాలికలు ఉత్తమ ప్రదర్శన ఇవ్వడంతో రాష్ట్రస్థాయి పోటీలకు సైతం ఎంపికయ్యారు. ఇలా ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు శిక్షణ ఇవ్వడం ఎంతో ఉపయోగపడుతుందని బాలికల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# బైపాస్ రోడ్డు హత్య కేసును ఛేదించిన పోలీసులు

### ఇద్దరు నిందితులు రిమాండ్‌కు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని సాయిరాం నగర్ బైపాస్ రోడ్డులో 2026 ఫిబ్రవరి 15న జరిగిన బోరె విశ్వనాథ్ హత్య కేసును పట్టణ పోలీసులు చేధించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు నిర్ధారించిన పోలీసులు, నిందితులు ఆలకుంట గంగాధర్, బోదసు తిరుపతిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల డి స్ పి. రఘుచందర్ వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామానికి చెందిన బోరె విశ్వనాథ్ 30, మేడిపల్లి మండలం పొరుమల్ల గ్రామానికి చెందిన వివాహిత ఆలకుంట లక్ష్మితో వివాహేతర సంబంధం పెట్టుకుని. వీరిద్దరూ జగిత్యాల పట్టణంలోని సాయిరాం నగర్ బైపాస్ రోడ్డులో ఒక ఇల్లు అద్దెకు తీసుకుని నివసిస్తున్నారు. తన భార్య పరాయి వ్యక్తితో ఉంటుందన్న కక్షతో వడ్డెర కాలనీ అంతర్గాం కు చెందిన లక్ష్మి భర్త ఆలకుంట గంగాధర్ 32, తన బావమరిది బోదసు తిరుపతి 41 ఇద్దరు కలిసి లక్ష్మి బైపాస్ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న బోరె విశ్వనాథ్ ను వెంబడించి వెనుక నుంచి కర్రలతో విచక్షణారహితంగా



దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన విశ్వనాథ్‌ను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. దాడి సమయంలో గాయపడిన లక్ష్మి అక్కడి నుండి తప్పించుకుంది. మృతుని తండ్రి బోరె చంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు తో పట్టణ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి మంగళవారం మధ్యాహ్నం లింగంపేట రైల్వే స్టేషన్ సమీపంలో నిందితులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో విచారించగా తాము చేసిన నేరాన్ని నిందితులు అంగీకరించారు. కేసును త్వరితగతిన ఛేదించిన ఇన్స్పెక్టర్ కరుణాకర్, సిబ్బందిని డి స్ పి అభినందించారు.

# కారు బీభత్సం..

మద్యం మత్తులో కారు నడిపిన వ్యక్తి

మరిమడ్ల లో విద్యుత్ స్తంభాలను ఢీకొట్టిన వైనం

రోడ్డుపై తెగిపడిన విద్యుత్ తీగలు

తృటిలో తప్పిన ప్రమాదం

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:**

మద్యం మత్తులో ఓ కారు డ్రైవర్ సృష్టించిన బీభత్సం స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. కారు బీభత్సానికి విద్యుత్ స్తంభాలు విరిగిపడడంతో పాటు తీగల సైతం తెగి రోడ్డు మీద పడ్డాయి. కాగా ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పోల్చుకుని పీల్చుకున్నారు. మండలంలోని మర్రిమడ్ల చర్చి సమీపంలో అతివేగంగా దూసుకొచ్చిన కారు ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కన



ఉన్న విద్యుత్ స్తంభాలను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి విద్యుత్ స్తంభాలు దెబ్బతినగా, వైర్లు తెగిపడ్డాయి. తృటిలో ప్రమాదం తప్పింది. కారులో ఉన్న డ్రైవర్ మద్యం మత్తులో తూలుతూ కనిపించడమే కాకుండా, కారులో పెద్ద ఎత్తున మద్యం సీసాలు ఉండడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చి సమీపంలో నిత్యం భక్తులు, ప్రజల రాకపోకలు ఉండగా, కారు స్తంభాలను ఢీ కొట్టిన సమయంలో ఆ ప్రాంతంలో జన సందోహం లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. మద్యం మత్తులో ఇష్టారాజ్యంగా వాహనం నడిపి భయభ్రాంతులకు గురిచేసిన డ్రైవర్‌పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మానకొండూర్‌లో దారుణ హత్య

కన్న కొడుకును దారుణంగా చంపిన తండ్రి

కొడుకు వేధింపులే హత్యకు కారణం

పోలీసులకు లొంగుపోయిన నిందితుడు

**మానకొండూర్ , ప్రభాతవార్త:**





కన్న తండ్రే కుమారుని పాలిట కాల యముడయ్యాడు. కొడుకు రాత్రి పూట ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో తండ్రి బండ రాయితో తలపై మొది హత్య చేసిన ఘటన మానకొండూర్ మండల కేంద్రంలో మంగళ వారం కలకలం రేపు తోంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపినవరాల ప్రకారం మానకొం డూర్ మండల కేంద్రానికి చెందిన పురం కనకయ్య అనే వ్యక్తికి నలుగురు కుమారులు, చిన్న కుమారుడు శ్రీనివాస్(35) అనే వ్యక్తి మద్యానికి బానిసై నిత్యం మద్యం తాగి వచ్చి తండ్రిని వేధిస్తుండేవాడు. ప్రతిరోజు తండ్రితో గొడవ పడుతుండే వాడు. కొడుకు వేధింపులతో కనుకయ్య తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. సోమవారం రాత్రి తండ్రి, కొడుకు మధ్య తీవ్రమైన గొడవ జరిగింది. గొడవ అనంతరం రాత్రి ఇంటి ముందు వరండాలో శ్రీనివాస్ నిద్రపోయిన తర్వాత కనకయ్య బండరాయితో కుమారుడి తలపై బలంగా బాదాడు. శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెంది రక్తపు మడుగులో ప్రాణాలు విడిచాడు. కుమారున్ని హత్య చేసిన అనంతరం నిందితుడు కనకయ్య స్వయంగా మానకొండూర్ పోలీస్ స్టేషన్ కు అర్ధరాత్రి వెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, సీఐ సంజీవ్ మంగళవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి అన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు.

# వేములవాడలో వైభవంగా రాష్ట్ర స్థాయి యూత్ వాలీబాల్ పోటీలు

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాజన్న సిరిసిల్ల వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి (యువతీ యువకుల) యూత్ వాలీబాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఒలింపిక్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఇచ్చిన హామీ మేరకు వేములవాడ ప్రాంతంలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని, రుద్రంగి, సనుగుల, మూడపల్లి వంటి గ్రామాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించారని, గ్రామీణ నైపుణ్యాన్ని వెలికితీయడానికే 'సీఎం కప' ప్రవేశపెట్టారని తెలిపారు. గత ప్రభుత్వం నిరక్ష ్యంల్లి చేసిన స్టేడియం పనులను ప్రస్తుతం ముమ్మరం చేశామని, త్వరలోనే 3 ఎకరాల్లో ఇండోర్ స్టేడియం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే క్రీడాకారుల డైట్ చార్జీలను 40 శాతం పెంచామని గుర్తు చేస్తూ, యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల రమేష్ బాబు, కార్యదర్శి హనుమంత రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీ కుమార్ తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### వృద్ధురాలి హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

పెద్దపల్లి జిల్లా కోర్టు సంచలన తీర్పు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

దొంగతనం కోసం వృద్ధురాలిని అతి దారుణంగా హత్య చేసిన కేసులో నిందితుడికి పెద్దపల్లి జిల్లా కోర్టు జీవితకాల కఠిన కారాగార శిక్ష, రూ.10వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. కోదురుపాక గ్రామానికి చెందిన కొదటి సంపత్ రావు జులాయిగా తిరుగుతూ దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో 2019లో తన ఇంటి ఎదురుగా ఒంటరిగా ఉంటున్న పెద్దమ్మ కొదటి చంద్రమ్మ మెడలోని బంగారు గొలుసుపై కన్నేసిన నిందితుడు, అర్ధరాత్రి ఆమె ఇంట్లోకి ప్రవేశించి పీటతో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం ఆమె మెడలోని గొలుసును దొంగిలించి పరారయ్యాడు. మృతురాలి కుమారుడు రామారావు ఫిర్యాదు మేరకు అప్పటి సుల్తానాబాద్ ఎస్.ఐ రాజేష్ కేసు నమోదు చేయగా, సీఐ మహేందర్ రెడ్డి లోతుగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ఈ కేసును విచారించిన పెద్దపల్లి జిల్లా జడ్జి కె.సునీత, సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడు సంపత్ రావు నేరం చేసినట్లు నిర్ధారించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకెన రవి పక్కా ఆధారాలతో కోర్టులో వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించారు. పోలీసు అధికారుల సమర్థవంతమైన దర్యాప్తు, సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టడం వల్లే నిందితుడికి శిక్ష పడిందని ఉన్నతాధికారులు కొనియాడారు. ఈ కేసులో చురుగ్గా వ్యవహరించిన సీఐ సుబ్బారెడ్డి, ఎస్.ఐ చంద్రకుమార్, కోర్టు కానిస్టేబుళ్లు శ్రీనివాస్, కోటేశ్వరరావులను రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్, పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

వేములవాడ రూరల్ మండలంలో ని హనుమాజీపేట గ్రామంలో మంగళవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం హనుమాజీపేట గ్రామానికి చెందిన తీపి రెడ్డి అశోక రెడ్డి తన ద్విచక్ర వాహనంపై గ్రామం వైపు వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన నాంపల్లి నితిన్ తన బైక్ తో వెనుక నుండి బలంగా ఢీ కొట్టారు ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ జంకె మధు ఘటనా స్థలానికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు ఇలా ఉండగా వీరిద్దరి మధ్యలో గత వారం రోజులుగా డబ్బుల విషయం గురించి వీరిద్దరి మధ్యలో పంచాయతీలు నడుస్తున్నాయి అని గ్రామస్తులు అంటున్నారు పాత కక్షలే ఈ యాక్సిడెంట్ కు కారణమని గ్రామానికి చెందిన ప్రముఖులు ముక్కున వేలేసు కుంటున్నారు.

### అనారోగ్య కారణాలతో మైనర్ బాలిక ఆత్మహత్య

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన మైనర్ బాలిక అనారోగ్య కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. నందగిరి గ్రామానికి చెందిన మైనర్ బాలిక (15) కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో బాధపడుతుండగా తల్లిదండ్రులు వివిధ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ ఇప్పించినను వ్యాధి నయం కాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది తన ఇంట్లో మంగళవారం ఇంటి దూలం కి చీరతో ఊరవేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృత్తిరాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### పశువులపై చిరుత దాడి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



మండలములోని తిప్పాపూర్ గ్రామ శివారులో వ్యవసాయ బావుల వద్ద ఉన్న పశువులపై చిరుత దాడి చేసి చంపేసినట్లు బాధిత రైతులు వాపోయారు. దాదాపు నాలుగు దూడలను చంపి నట్లు గ్రామస్తుల సమా చారం. విషయం తెలు సుకున్న అటవీ శాఖ సిబ్బంది శివారు ప్రాంతాలకు చేరుకొని చిరుత పాద ముద్రలను గుర్తించి, చిరుతను పట్టుకునే పనిలో పడ్డారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ ఐ అశోక్ సూచించారు. పశువులను ఇంటి వద్ద కట్టేయాలని, పొలాల వద్దకు వెళ్లేప్పుడు రైతులు గుంపులుగా వెళ్లాలన్నారు. చిరుత ఆనవాళ్లు కనబడితే సంబంధిత అధి కారులకు సమాచారం అందించాలని సూచించారు.

## మేడిపల్లిలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు కొండాపూర్, పోరుమల్ల, గుండ్లపల్లి గ్రామాల్లో కెసిఆర్ 72 వ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసు కున్నారు. ఉద్యమ సారథి, తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం పార్టీ నాయకులు మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ పల్లెల్ని సస్యశ్యామలం చేసి, రైతురుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతుబంధు లాంటి ఎన్నో పథకాల్ని ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్ సొంతమన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పుట్టినరోజు సంబరాలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, సర్పంచులు మకిలి దాసు, అజిత్ రావు మాజీ సర్పంచ్ అభిలాష్, పోరుమల్ల గ్రామ అధ్యక్షులు నారాయణగౌడ్, మేడిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు దేశవేని కృష్ణ, మాజీ ఎంపీపీ ఉమాదేవి రాజారత్నాకర్రావు మాజీ సర్పంచ్ ఈర్నాల సంపత్, ఉపసర్పంచ్ తోపారపు అర్జున్, ముక్కెర గంగాధర్, రొడ్డమల్లేష్, నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## పిల్లలకు పండ్ల పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అంగన్వాడీ కేంద్రంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో సత్సంగం నిర్వహించి, వారికి స్వయంగా భోజనం వడ్డించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలతో మాట్లాడి వారి అభిరుచులు, చదువులపై ఆసక్తిని తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులకు భోజనం వడ్డించారు చాటారు. అనంతరం ఇటీవల ఎన్నికైన 22వ వార్డు కౌన్సిలర్ టేకుల శిరీ!!షనరేష్లను అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరీ శుభాకాంక్షలు తెలిపి, వారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎవరు కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## కెసిఆర్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అపూర్వమని, ఆయన నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని నాయకులు పేర్కొన్నారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండి, మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షి ంచారు.. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో రామక్రిష్ణ విద్యార్థుల విజయకేతనం

కోరుట్ల, ప్రభాతవార్త :



శాతవాహన యూనివర్సిటీ సోమవారం మధ్యాహ్నం ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ ( ళి 25 ) ఫలితాలలో రామక్రిష్ణ విద్యార్థులు విజయ పరంపర కొనసాగించారు. బీఎస్సీ విభాగంలో ఈర్నాల శృతి 9.64 జిపిఎ, పిట్టల ప్రవళిక 9.48 జిపిఎ, నేమూరి స్పందన 9.08 జిపిఎ, సారా ముస్తాక్ హుస్సేన్ 9.08 జిపిఎ, కైరం కొండ కీర్తన 9.04 జిపిఎ, బీకాం విభాగంలో మామిడిపల్లి పల్లవి 8.88 జిపిఎ, ముస్కాన్ 8.88 జిపిఎ, ఇప్పకాయల హరిణి 8.84 జిపిఎ, జేము హరిణి 8.84 జిపిఎ, రాచకొండ మాధవ్ 8.84 జిపిఎ, బిఎస్సి విభాగంలో కోడూరి రేణుక 8. 76 జిపిఎ, శివరాత్రి వైష్ణవి 8.64 జిపిఎ, ధ్యావనపల్లి హర్షిత 8.52 జిపిఎ, నాగెల్లి వర్ష 7.44 జిపిఎ, బి బి ఏ విభాగంలో బత్తిని శ్రావణి 7.0 జిపిఎ , గుగ్గిళ్ళ శివాని 6.28 జీపీఎ సాధించారు. జగిత్యాల జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామక్రిష్ణ సన్మానించారు. డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు కుమార్ లు పాల్గొన్నారు.

## అరుణోదయ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 51!! ఉత్తీర్ణత శాతం నమోదు చేసి, కోరుట్ల నియోజకవర్గంలోనే మెరుగైన ఫలితాలు సాధించారు. దీనిలో భాగంగా మొదటి సెమిస్టర్ ఎంపీసీఎస్ విభాగంలో పసులోటి స్నేహ 9.48, ఇల్లుటపు శ్రావణి 9, బి జెడ్ సి విభాగంలో కుభా అంజుమ్ 9.44, సాయిస్త నూరిన్ 9.36, షహీన్ సదాఫ్ 9.04, రామగిరి వైష్ణవి 9, డాటా సైన్స్ విభాగంలో మహమ్మద్ అష్రత్ 9.32. బీకాం కంప్యూటర్ విభాగంలో చిట్యాల సాయి ప్రసన్న 9.18, వరుగంటి మధులిక 9.04, తిరి రష్మీజ 9.01. కోరుట్ల నియోజకవర్గ మరియు పట్టణ అత్యధిక మార్కులు సాధించారు. విద్యార్థులను ఉద్దేశించి కరస్పాండెంట్ మాట్లాడుతూ డిగ్రీ మొదటి రెండవ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ గ్రామీణ ప్రాంతంలోనే మొట్టమొదటి యు పి ఎస్ సి కోచింగ్ సెంటర్ కోరుట్ల లో శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల, వేదిక్ ఎస్ఆర్ఎం ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ కళాశాల ప్రిన్సిపల్ పోతని నవీన్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ లక్షి ్మ భవాని అభినందించారు.

## త్రిమూర్తి శివ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల బ్రహ్మ కుమారీస్ శాఖ ఆధ్వర్యంలో త్రిమూర్తి శివ జయంతి (శివరాత్రి) వేడుకలను కటుకం లక్ష్మణ్ ఇంట్లో శివ పరమాత్ముని జెండా ఎగరవేసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ యాటం పద్మ ను బీకే రాజేశ్వరి యాటం పద్మ గారిని సన్మానించారు. మనం పూజించే దేవతలకు తినిపించని గుట్కా, బీడీ లాంటి వస్తువుల్ని మనం తినకూడదని ఇక నుండి అటువంటి వస్తువుల్ని ఆ పరమేశ్వరుడికి అర్పించి ప్రతి రోజు ఇక్కడ నేర్పించే సత్య గీతా జ్ఞానం వింటూ సర్వశక్తివంతుడైన ఆ పరమాత్ముని స్మృతి చేస్తూ శక్తిని పొందాలని తెలిపారు. బ్రహ్మ కుమారీస్ పరివారం రాజయోగ అభ్యాసకులు పాల్గొన్నారు .






## భీమారం మండలంలో వార్డు సభ్యుల ఓరియంటేషన్ శిక్షణ ఘన ప్రారంభం

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల కోసం నిర్వహిస్తున్న ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం మన్నెగూడెం రైతు వేదికలో మంగళవారం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం ఫిబ్రవరి 17 నుండి 21 వరకు ఐదు రోజుల పాటు కొనసాగనుంది. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. వార్డు సభ్యులకు తమ బాధ్యతలు, గ్రామాభివృద్ధి పథకాల అమలు విధానం, పంచాయతీ రాజ్ వ్యవస్థలో తమ పాత్ర, ఆర్థిక నిర్వహణ పద్ధతులు, మహిళా సాధికారత వంటి కీలక అంశాలపై నిపుణుల ద్వారా అవగాహన కల్పించనున్నారు. మొదటి రోజు నిర్వహించిన శిక్షణలో వార్డు సభ్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శిక్షణ ద్వారా గ్రామ స్థాయిలో సమర్థవంతమైన పాలన అందించడమే లక్ష్ యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం ఎంపీడీఓ, ట్రైనర్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పీఎంశ్రీ వెంకట్రావుపేట పాఠశాలలో మోటివేషన్ తరగతులు

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలోని పీఎంశ్రీ పాఠశాలలో మోటివేషన్ తరగతులు లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలోలీడ్ ఇండియా మిషన్-2047 ప్రత్యేక మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రచయిత, కాలమిస్టు, విశ్రాంత ప్రిన్సిపల్, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు పునాది మంచి అలవాట్లు, సమోన్నత జీవనశైలి అని పేర్కొన్నారు. విద్యనే ఆయుధంగా తీసుకొని పేదరికాన్ని జయించి దేశాభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులను సూచించారు. ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే మంచి నడవడిక, క్రమశిక్షణ, స్మార్ట్ వర్క్ అవసరమని వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచి కృషి చేస్తే ప్రతి ఒక్కరూ అనుకున్న స్థాయికి చేరవచ్చని తెలిపారు. ప్రతి ప్రయత్నంలో గత ఫలితాలను అధిగమిస్తూ ముందుకు సాగాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకుని విశ్లేషణాత్మక దృక్పథంతో చదువును అభ్యసించాలని పిలుపునిచ్చారు. శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ, తల్లిదండ్రుల కలలను సాకారం చేయడానికి విద్యార్థులు పట్టుదలతో చదవాలని సూచించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాళ్లబండి రవీందర్ రెడ్డి సభాధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు, 200కు పైగా విద్యార్థులు హాజరై ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.



# న్యాయవాదిపై దాడి ఘటనపై ఖని కోర్టులో ప్రైవేట్ కంప్లైంట్

-దాఖలు చేసిన బాధిత న్యాయవాది

-బాధ్యులుగా వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, డిప్యూటీ ఎన్నికల అధికారి శరత్ బాబు సిఐ గన్ మెన్ ప్రవీణ్‌పై చర్యలకు వినతి

-వాదనలు విన్న న్యాయమూర్తి

-విచారణ రేపటికి వాయిదా

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఈనెల 10 న ఎల్బీనగర్ లో కోర్టు నుంచి ఇంటికి వెళుతున్న న్యాయవాది మార్కాపూరి తిలక్ ను అడ్డగించి తన కేసుకు సంబంధించిన డబ్బులు లాక్కోవడమే కాక గన్ మెన్ చేయి చేసుకోవడం పై మంగళవారం గోదావరిఖని రెండవ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఎదుట బాధిత న్యాయవాది ప్రైవేట్ కంప్లైంట్ బి ఎన్ ఎస్ ఎస్ దాఖలు175 (4) చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది తాను ఈ నెల 10న విధి నిర్వహణ నుంచి ఇంటికి వెళుతుండగా తన జేబు చెక్ చేసిన పోలీసులు తన వద్ద కేసుకి సంబంధించిన 47,500 తీసుకోవడమే కాకుండా సిఐ ఇంద్రసేనారెడ్డి తనపై దౌర్జన్యం చేయడమే కాకుండా గన్ మెన్ తనపై దాడి చేశాడని అకారణంగా దూషించారని న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం ఇచ్చారు.అంతే కాక తన వద్ద ఉన్న డబ్బును మొబైల్ ఫోను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఫ్లయింగ్ స్క్వాడ్ కు అప్పగించారని ఆయన వాపోయారు. అనంతరం ఇట్టి విషయం తాను గోదావరిఖని న్యాయవాద సంఘ సభ్యులకు తెలియజేయగా సభ్యులంతా తనకు మద్దతుగా మున్సిపల్ కార్యాలయానికి రాగా అక్కడికి వచ్చిన సీఐ ఇంద్రసేనారెడ్డి మరో మారు న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా న్యాయవాదులకు కొమ్ములు ఉంటాయా...అంటూ దుర్భాషలాడుతూ బెదిరించారని ఇవన్నీ విషయాలు తాము సెల్ ఫోన్ ద్వారా రికార్డ్ చేశామని బాధిత న్యాయవాది న్యాయమూర్తి ఎదుట 133,61(2)(బి), 356(2), 351(2), రెడ్ విత్ సెక్షన్ 3(5) బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం చర్యలు తీసుకోవాలని వాంగ్మూలం ఇచ్చారు వాంగ్మూలం విన్న న్యాయమూర్తి సి ఎఫ్ నం .93/2026 కింద కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం కేసు బుధవారానికి వాయిదా వేయడం జరిగింది. అధికార దుర్వినియోగం తో పాటు చట్టాన్ని చేతిలో తీసుకున్న సీఐ, గన్ మెన్ చర్య తీసుకోవాలని బాధిత న్యాయవాది న్యాయమూర్తిని కోరారు.కాగా న్యాయవాదిపై జరిగిన దాడి, న్యాయవాదులపై వన్ టౌన్ సిఐ దురుసు ప్రవర్తన పై న్యాయవాదులు చేస్తున్న నిరసన మంగళవారం నాటికి నాల్గవ రోజు చేరుకుంది.న్యాయవాదుల నిరసనతో గోదావరిఖని లోని మూడు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టుల తో పాటు సీనియర్ సివిల్ జడ్జి , అదనపు జిల్లా న్యాయస్థానంలో కోర్టు విధులు స్తంభించిపోయాయి.

# మరిచిపోలేని స్నేహం సామాజిక సేవతో జ్ఞాపకం

జాతరలో స్నేహితుని జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు

ప్రభాతవార్త బీర్పూర్:




జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవం జరుగుతున్న వేళ భక్తుల సౌకర్యార్థం తుంగూరు గ్రామ జై గణేష్ యూత్ సభ్యులు భక్తుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసి మూడు రోజులపాటు మంచినీటిని అందజేసారు.తోటి మిత్రుడు యూత్ సభ్యుడైన చెప్పాల సునీల్ కీర్తిశేషులు కావడంతో తమ స్నేహితుని జ్ఞాపకార్థం స్నేహం జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భక్తుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. అపర భగీరథులుగా మారి భక్తుల దహార్తిని తీర్చేందుకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేసిన చోట గుట్టపైన భక్తులకు తాగునీరు అందజేసి చుట్టుపక్కల గ్రామాల యువతకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి కార్యక్రమాలు ఉన్నా సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందు ఉంటామని భగవంతుని సేవ చేసుకోవటం దేవుడు మాకు కల్పించిన అదృష్టమని ఎంతో దూరం నుండి భక్తులు గుట్ట పైకి వచ్చి దాహంతో ఇబ్బంది పడకూడదని చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తమ ప్రాణ స్నేహితుడైన మిత్రుడు యూత్ సభ్యుడు తమ నుండి దూరమైన అతని జ్ఞాపకాలు మా వెన్నంటే ఉన్నాయని అతని గుర్తుగా చలివేంద్రం ఏర్పాటు చేశామని మిత్రుడు కూడా గతంలో సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందు ఉండేవాడని తెలిపారు.భక్తుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసి భక్తుల దాహార్తిని తీర్చిన జై గణేష్ యూత్ సభ్యులను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించి అభినందించారు వారితోపాటు బీర్పూర్ మండల చుట్టుపక్కల గ్రామ ప్రజలు తుంగూరు గ్రామ ప్రజలు భక్తులు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రశంసలతో అభినందించారు. చివరి రోజైన రథోత్సవం రోజు అర్చకులు యూత్ సభ్యులకు చేసిన సేవలకు గాను సన్మాన కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనం అందించి భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాల్లో సేవా కార్యక్రమాల్లో గుడికి సంబంధించిన దైవ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఇలానే ఎల్లప్పుడూ యువత సేవా కార్యక్రమాలకు పోటీపడుతూ ముందు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జై గణేష్ యూత్ అధ్యక్షులు లక్కాకుల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి పొన్నామల్ల నాగరాజు సోషల్ మీడియా కన్వీనర్ కంది విజయ్ యూత్ సభ్యులు వంశీ మధు నందు హర్ష విష్ణుతేజ రంజిత్ సాయిప్రనవ్ రిషి ప్రణీత్ నవీన్ అజయ్ సనత్ నవదీప్ రామ్ వంశీ మధు చరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో కేసీఆర్ జన్మదిన వేడుకలు..

వైద్య సేవలతో సేవా కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సన్ రైజ్ హాస్పిటల్ కరీంనగర్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో వైద్య బృందం సుమారు 350 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించింది. రక్తపోటు, మధుమేహం వంటి సాధారణ ఆరోగ్య సమస్యలపై పరీక్షలు చేసి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఈ శిబిరం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. కార్యక్రమానికి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ ఆయన జన్మదినాన్ని సేవా దినంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు పొందాలని కోరుకున్నారు. ఉచిత వైద్య శిబిరం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపయోగకరమైన సేవలు అందినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కృష్ణారావు, తిప్పాయపల్లి సర్పంచ్ రాజేశం, నాయకులు కొత్తూరు స్వామి, బైరి వెంకటి, కాసారపు తిరుపతి మాజీ సర్పంచ్ లు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదినం

ఆవాసంలో పండ్ల పంపిణీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్వరాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో పట్టణ యూత్ నాయకులు పండ్ల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల వాల్మీకి ఆవాసంలో పండ్లు పంపిణీ చేశారు.

# ప్రైమరీ స్కూల్ క్విజ్ కాంపిటీషన్‌లో విద్యార్థుల ప్రతిభ

చందుర్తి ప్రభాతవార్త:



సనుగుల స్కూల్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో 3,4,5 తరగతుల పాఠ్యాంశాల ఆధారంగా మంగళవారం సనుగుల ఉన్నత పాఠశాలలో క్విజ్ కాంపిటీషన్ పోటీలను నిర్వహించారు,ఇట్టి క్విజ్ పోటీల్లో విజేతలుగా ప్రథమ స్థానం బండ్లపల్లి ప్రాథమిక పాఠశాల ద్వితీయ స్థానం జోగాపూర్ ప్రాథమిక పాఠశాల,తృతీయ స్థానం కిష్టంపేట ప్రాథమిక పాఠశాల ఎంపికైంది, విజేతలకు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుసత్యనారాయణ బహుమతులను ప్రధాన చేశారు, ఈ సందర్భంగా క్విజ్ అనుసంధాన కర్తగా కర్ర శ్రీధర్ వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో సనుగుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ బండపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జువ్వాడి అనిల్ రావు పాల్గొన్నారు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఉపాధ్యాయులను మండల విద్యాధికారి వినయ్ కుమార్ అభినందించారు.

# గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండాచౌరస్తా లేబర్ అడ్డా వద్ద గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అమావాస్య అన్న ప్రసాద వితరణలో భాగంగా 32వ మాసాన్ని పురస్కరించుకుని సప్తవర్ణం ఫ్లెక్సీ ప్రింటింగ్ వారు వోల్లాల సుమలత ప్రసాద్ కుటుంబ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కాసనగొట్టు వినయ్ మాట్లాడుతూ.. గత 31 నెలల నుండి దాతల సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సెక్రటరీ రావికంటి రాజు, ఉపాధ్యక్షులు చిట్టిమల్ల రవి, కోశాధికారి కటకం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ నాగమల్ల శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, బొల్లం ఆంజనేయులు, మరియు సభ్యులు పైడా నరేందర్, తొడుపునూరి వెంకటేశం, ముస్త్యాల ప్రదీప్, సంకీస ఆంజనేయులు, కముటాల గురుచరణం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌జీలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలోని ఆర్‌జీ1 ఏరియాలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రజా సంబంధాల విభాగం మంగళవారం ప్రకటన విడుదల చేసింది. సింగరేణి సేవా సమితి ఆర్‌జీ1 ఆధ్వర్యంలో హైదరాబాదుకు చెందిన మాత రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈనెల 19న (గురువారం) ఆర్‌సీఓఏ క్లబ్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిబిరం కొనసాగుతుంది. ప్రముఖ ఆయుర్వేద నిపుణుడు డా. శ్రీ విశ్వనాథ మహర్షి శిబిరంలో రోగులను పరిశీలించి సలహాలు ఇవ్వనున్నారు.చర్మవ్యాధులు, మోకాళ్ల నొప్పులు, గుండె దడ, రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, మలబద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలకు సంబంధించిన సమస్యలు తదితర వ్యాధులకు ప్రత్యేక వైద్య సలహాలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్య సేవలు ఉచితంగా అందించబడతాయి. అయితే మందులకు నామమాత్రపు చార్జీలు వసూలు చేయబడతాయి.సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజలు మరియు పారిశ్రామిక ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. మరిన్ని వివరాలకు డా. విశ్వనాథ మహర్షిని 9849574706 నంబరులో సంప్రదించవచ్చని సూచించింది.

## సామాజిక సేవలో రామ్ సేన యూత్ సభ్యులు..

### జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాల ఏర్పాట్లలో నిమగ్నం..



**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. మూడు రోజులపాటు నిర్వహించిన జాతర ఉత్సవాలలో తుంగూరు గ్రామానికి చెందిన రామ్ సేన యూత్ సభ్యులు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా మారి గుడి పరిసరాలలో గుడికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. మూడు రోజుల పాటు నిర్వహించిన అన్న ప్రసాదం కార్యక్రమంలో భాగస్వామ్యం కావడంతో పాటు గుడి పరిసరాలలో ఏర్పాటు చేసిన పార్కింగ్ గుడి పైన భక్తుల రద్దీ అదుపు చేయడంలో ఆలయ పాలకమండలికి సహకారం అందించడంలో ముందు ఉండి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. సామాజిక సేవలో పాలుపంచుకుంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న రామ్ సేన యూత్ సభ్యులను ఆలయ చైర్మన్ మరియు పాలకమండలి సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ భగవంతుని సన్నిధానంలో సేవ చేయడం తమ అదృష్టమని భవిష్యత్తులో భగవంతుని సేవకు ఎలాంటి అవకాశం వచ్చినా ఎల్లప్పుడూ ముందు ఉంటామని తెలిపారు. భగవంతుని సన్నిధానంలో కాకుండా గ్రామ సేవలు కూడా ఎల్లప్పుడూ ముందు ఉంటామని సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉంటుందని తమకు ఈరోజు భగవంతుని సన్నిధానంలో సేవా కార్యక్రమం దొరకడం తమ అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ సేన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రమైన జగిత్యాలలో కేసీఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ధరూర్ క్యాంప్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో కలిసి జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేశ్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వాల్మీకి ఆవాసం, యం సి హెచ్, వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వోద్దినేని హరిచరణ్ రావు, వొళ్ళెం మల్లేశం, కౌన్సిలర్లు కోరు కంటి రాము,దేవేందర్ నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల దరఖాస్తులు ప్రారంభం ..

### ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి

### : ప్రిన్సిపాల్ లావ

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ బి. లావణ్య తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మోడల్ స్కూల్‌లో ప్రవేశం కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు సంబంధించిన ప్రకటన ఇప్పటికే వెలువడిందని తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో చదువుకునేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. దరఖాస్తులు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో సమర్పించాల్సి ఉంటుందని, విద్యార్థులు తమ కుల ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, తాజా ఫోటో, ఫోన్ నంబర్ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల కోసం దరఖాస్తు రుసుం రూ.125 కాగా, ఓసీ విద్యార్థులకు రూ.200గా నిర్ణయించినట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం పాఠశాల పనివేళల్లో సంబంధిత సర్టిఫికెట్లతో కలిసి ప్రభుత్వ మోడల్ స్కూల్‌ను ప్రత్యక్షంగా సంప్రదించాలని, అవసరమైన మార్గదర్శకత్వాన్ని ఉపాధ్యాయులు అందిస్తారని ప్రిన్సిపాల్ బి. లావణ్య తెలిపారు.

## ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ ప్రక్రియ వి. గంగాధర్ గెజిటెడ్ హెడ్మాస్టర్, టి.సుధీర్ ఇంగ్లీష్.(స్కూల్ అసిస్టెంట్), కే.ప్రణోయ్ కుమార్ ఫిజిక్స్ (స్కూల్ అసిస్టెంట్) ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 10వ తరగతి పిల్లలకు సంబంధించిన ఫార్మేటివ్ అసెస్మెంట్, పేర్ నోట్స్ అన్ని వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం. ఏ.బారీ, ప్రిన్సిపల్ శ్రీమతి సెలెన్ బారీ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్, టి. సుధీర్ కుమార్ ఇంగ్లీష్ (స్కూల్ అసిస్టెంట్), కే ప్రణోయ్ కుమార్ ఫిజిక్స్ (స్కూల్ అసిస్టెంట్) పాల్గొన్నారు.

## రామాలయ అభివృద్ధికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు అనుబంధ గ్రామం ఆరెపల్లిలోని శ్రీ రామాలయం ఆరెపల్లి నిధుల కొరతతో నిలిచిపోయిన నిర్మాణ పనులకు ఊరటనిచ్చేలా సామాజికవేత్త తూడి లచ్చన్న ముందుకు వచ్చారు. ఆలయాన్ని స్వయంగా సందర్శించిన ఆయన, ఆలయ అభివృద్ధి మరియు మరమ్మతుల కోసం తన వంతుగా రూ.20,000లను ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా తూడి లచ్చన్న మాట్లాడుతూ గ్రామ దేవాలయాల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు, ఏఆర్‌పి యూత్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయం అభివృద్ధికి ముందుకు వచ్చిన లచ్చన్నను అభినందిస్తూ, ఇతర దాతలు కూడా సహకరించాలని గ్రామ ప్రజలు కోరారు.

## లోక కళ్యాణార్థం గాయత్రి మహా యజ్ఞం.

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..**




మాఘ మాస అమావాస్య సందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని గాయత్రి జ్ఞాన మందిరం యందు గాయత్రీ యజ్ఞం మరియు మృత్యుంజయ హోమం కాసం అశోక్ గురూజీ పర్యవేక్షణ లో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పుట్టబత్తిన శంకర్ దంపతులు పోచమ్మల సంపత్, మంచి గంగారాం, లంబ తిరుపతి, మండలూజు భాస్కర్, కొమరవెల్లి లక్ష్మి పరివార్ సభ్యులు పరజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదుపరి అన్నప్రసాద వితరణ అధ్యక్షులు కొమురవెల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగింది.

# మెట్‌పల్లి వార్త



## మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రికి సన్మానం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి సోహెల్, ఎండి తలహా, షేక్ మహ్మద్ లు అలాగే బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్ లు మంగళవారం శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు పోతు సత్యనారాయణ, సాదుల్లా అంజయ్య, జిందామ్ ప్రతాప్, బండి నాగరాజు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితోనే మున్సిపల్ ఎన్నికలు విజయవంతం

మున్సిపల్ కమిషనర్ టి.మోహన్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** సమిష్టి కృషితోనే మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలు ఆర్డీవో శ్రీనివాస్ పర్యవేక్షణలో విజయవంతం అయ్యాయని మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికలకు దాదాపు 50 రోజుల నుండి ఎన్నికల పనులు చేస్తూ... సమిష్టిగా మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా ముగిసాయని తెలిపారు. ఎన్నికల్లో ఇంజనీర్, శానిటేషన్, మెప్మా, పారిశుద్ధ సిబ్బంది, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బంది, బిల్ కలెక్టర్ సిబ్బంది ల కృషితోనే మున్సిపల్ ఎన్నికలు విజయవంతమైనయని ఆయన పేర్కొన్నారు. అధికారులకు సిబ్బందికి కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీఓ రాజేంద్రప్రసాద్, డిఈ నాగేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, మెప్మా టీఎంసీ సోమిడి శివ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాసాల మల్లికార్జున్ పర్యవేక్షణలో అన్నదానము

**సారంగాపూర్ ప్రభాత వార్త:** సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో దుబ్బా రాజన్న రథోత్సవం సందర్భంగా వచ్చిన అశేష భక్తజనానికి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో ప్రత్యేక పూజలు, అన్నప్రసాద కార్యక్రమాన్ని మండల ఆర్యవైశ్య సంఘం, ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి యాసాల మల్లిఖార్జున్ పర్యవేక్షణలో ఆర్యవైశ్యుల దాతల సహకారంతో ఘనంగా నిర్వహించినారు ఇట్టి కార్యక్రమంలో బోడ్ల రాజమోళి, ఎర్ర నారాయణ , గోవర్ధన్ , గణేష్ , మధుసూదన్ , మండల ఆర్యవైశ్య నాయకులు , ఆర్యవైశ్య ప్రముఖులు భక్తులు ప్రజలు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ**

**రూ. 40 లక్షలతో సిసి మురికి కాలువ నిర్మాణానికి భూమి పూజ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధియే ప్రజా ప్రభుత్వ లక్ష యమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరి విజయ అన్నారు. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన గ్రామంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో రూ. 40 లక్షలతో మురికి కాలువల నిర్మాణం, సిసి రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు ఎన్నికల అనంతరం అభివృద్ధియే లక్ష్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నుండి మొదలుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు.రానున్న



రోజుల్లో మరిన్ని నిధులతోటి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనుముల రాజేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ లతోపాటు పంచాయతీరాజ్ ఏఈ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 72 వ జన్మదిన వేడుకలు

మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాపా గారి వెంకట స్వామి గౌడ్ అధ్యక్షతన మాజీ కెడిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్రావు ఆధ్వర్యంలో స్థానిక రామాయణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ సాధించడానికి కృషిచేసి తెలంగాణ రూపురేఖలు మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ, బిఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్ యాదవ్, వార్డు సభ్యులు ఎగదండి స్వామి, కరవారి శంకర్, గ్యార దేవరాజ్, ఎగదండి అర్జున్, పిట్ల శ్రీమతి, చిలుక ప్రశాంత్, గోగు లింగం యాదవ్, శనిగరపు ఆనందం, రాజు, వహీద్, సింగారపు నాగరాజ్ గౌడ్, బరుకుటం తిరుపతి లతోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి శిక్షణ తరగతుల్లో మర్రిగడ్డ సర్పంచ్

చందుర్తి ప్రభాతవార్త:





హైదరాబాద్‌లోని రాజేందరనగర్‌లోని పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించే జాతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ తరగతులకు చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామ సర్పంచ్ దూది మనీషా శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఇటీవల సర్పంచ్ గా ఎన్నికైన చందుర్తి మండలం మర్రిగడ్డకు చెందిన సర్పంచ్ దూది మనీషా శ్రీనివాసరెడ్డి ఈ శిక్షణ తరగతులకు తరలి వెళ్లారు. ఈ శిక్షణ తరగతుల్లో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు,ఆర్థికస్థితిని మెరుగు పరచడం, మౌళిక సదుపాయాలు కల్పించడం,ఉపాధి అవకాశాలను పెంపొందించడం,పేదరిక నిర్మూలన వంటి వాటిపై అవగాహన కల్పించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. హైదరాబాద్ లో రాజేంద్రనగర్ లో ఈనెల 19 వ తేది వరకునిర్వహించే శిక్షణ తరగతుల్లో జిల్లాలోని ఐదుగురు సర్పంచ్‌లు హాజరయ్యారు.ముఖ్యంగా మహిళా సాధికారత, పంచాయతీ విధులు, పని విభజనపై పై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు,

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు టీబీజీకేస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ నాయకులు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు ఎన్నో హక్కులు కల్పించి సింగరేణిని సంస్థను లాభాలలో తీసుకువచ్చి సింగరేణి కార్మికులకు అండగా సింగరేణి మనుగడకు ఉతం ఇచ్చిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శమని,తెలంగాణలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందంటే కెసిఆర్ పాలనతోనే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పింగిలి సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్, అల్లం తిరుపతి, సైన్ల సత్యనారాయణ, వేముల రవిశంకర్, పిట్టల రాజమౌళి, వేగోలపు రవీందర్, శ్రీకాంత్ రావు, బొడ్డు వినయ్, పోతుల రవి, సునీల్, రేండ్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా బిరుదు కృష్ణ, వైస్ చైర్ పర్సన్‌గా అంతటి పుష్పలత

(సుల్తానాబాద్) కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు తనయుడు బిరుదు కృష్ణ, వైస్ చైర్ పర్సన్ గా జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ సతీమణి అంతటి పుష్పలత ఎన్నికయ్యారు. గత నాలుగు రోజులుగా ఎమ్మెల్యే విజన్న ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపు లో కౌన్సిలర్లు అందరూ ఏకగ్రీవ తీర్మానం చేసి చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కు ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే విజ్జన్న కు చైర్ పర్సన్ పదవి కట్టబెట్టారు. ఈ సందర్భంగా





ఇరువురు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని అవినీతికి తావు లేకుండా ప్రజల సమస్యలను తీరుస్తామని పేర్కొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణంలోని బిఆర్ఎస్ భవన్ లో బుధవారం కేసీఆర్ జన్మదిన వేడుకలను జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ భవన్ లో కెసిఆర్ జన్మదిన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నేతన్న చౌరస్తాలో కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు పండ్లు , బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ ,మ్యాన రవి, బొల్లి రామ్మోహన్, గూడూరి ప్రవీణ్, మాజీ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్ , ఆకునూరి శంకరయ్య, రేణుక, గడ్డం లత , చేరాల స్వాతి, బత్తుల వనజ, దిడ్డి శ్రీనివాస్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



ఇల్లంతకుంట మండల కేంద్రముతో పాటు ఆయా గ్రామాలలో రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.పార్టీ మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి అధ్యక్షతన బస్ స్టాండ్ ఆవరణలో కేకు కట్ చేసి,పండ్లు పంపిణి చేశారు.అనంతరం పెద్దలింగాపూర్ గ్రామములోగత కొద్ది రోజులుగా జరుగుతున్న రైతు నిరాహార దీక్షకు నాయకులు మద్దతుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జెడ్పి మాజీ వైస్ చైర్మన్ వేణు,మండల సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి,నాయకులు చెరుకుపల్లి రాజిరెడ్డి, గొడగు తిరుపతి,ఉడతలు వెంకన్న,వెంకట నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**-సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

**రామగిరి ప్రభాతవార్త:**గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి పై పలు తీర్మానాలు చేయడం జరిగింది. వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని తీర్మానించారు. ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్,జక్కుల పద్మ చందన్, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, ప్పున్న.మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నయన మనోహరం

- రమణీయంగా దుబ్బరాజన్న రథోత్సవం
- అశేష భక్తజనుల మధ్య కొనసాగిన ఆదిదేవుని రథోత్సవం
- రథం ముందు బలిహరణ, దిష్టికుంభం
- మదిమదిలోఓంకారధ్వానం

సారంగాపూర్ ప్రభాతవార్త:





దుబ్బరాజన్న క్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవంలో భాగంగా ఆలయంలో ప్రణవనాధంతో ప్రతిధ్వనించాయి. రమణీయంగా దుబ్బరాజన్న రథోత్సవం మదిమదిలో ఓంకారధ్వానంతో ఆలయం చుట్టూ భక్తులు పరమశివుడికి వినిపించేలా ఓం నమః శివాయ, శంభోశంకర, హరహర మహాదేవ అంటూ ధమరుక నాథాలు, ఓంకార ధ్వానాలు నినాదిస్తూ భక్త జనం మండలంలోని పెంబట్ల కోనాపూర్ గ్రామంలో స్వయంభూగా వెలిసిన దుబ్బరాజన్న క్షేత్రంలో ఉప్పొంగిని భక్తి పారవశ్యం.

## దుబ్బరాజన్న రథోత్సవం

అశేష భక్త జనం ఓం నమః శివాయ అంటూ పంచాక్షరి ప్రణవనాథం చేస్తుండగా దుబ్బరాజన్న ఆలయం ముందు పార్వతీ పరమేశ్వరులు రథంపై భక్తులకు దర్శనమిచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవంలో భాగంగా పెంబట్ల కోనాపూర్ గ్రామంలో మంగళవారం దుబ్బరాజేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండగగా సాగింది. సుమారు లక్షకు పైగా భక్తులు వేడుకలు వీక్షించి దుబరాజన్నకు నీరాజనం సమర్పించారు. దుబ్బరాజన్న బ్రహ్మోత్సవంలో భాగంగా మంగళవారం చివరి రోజు కావడంతో ఆలయంలో ఆశేషభక్త జనం మధ్య ఆలయం కిక్కిరిసి పోయింది. గండా దీపం గజాస్థూలం, బెల్లం మొక్కులు, కోడె మొక్కులు, కాగడాలు తదితర పూజలు భక్తులు నిర్వహించారు.

## రథోత్సవ ప్రాముఖ్యత

దుబ్బరాజన్న రథోత్సవం అంబరాన్ని అంటింది. ఉదయం స్వామివారిని, రక్తాన్ని వివిధ రకాల పూలమాలలతో పసుపు కొమ్ములతో మొక్కజొన్న కర్రలతో, గుమ్మడికాయలతో స్వామివారి రవాన్ని అలంకరించారు. రథం ముందు బలిహరణ, నవగ్రహ బంధన, దిష్టికుంభం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కైలాసం, చంద్రశేఖర శర్మ, మధు, సాగర్ శర్మ, గోవర్ధన శర్మాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ప్రత్యేక వేషధారణ

ప్రత్యేక వేషధారణంతో కాగడాలతో, కోలాటాలతో, పోతురాజు నృత్యాలతో, ఒగ్గు కళాకారులు, గుస్సాడి నృత్యాలు, విన్యాసాలతో భక్తులను అలరించారు. రథం ఆలయం నుండి బయటలుదేరి ఆలయం చుట్టూ శోభాయానం నిర్వహించారు. దీన్ని అశేషభక్తజనం ఆలయం చుట్టూ ఉండి వీక్షించారు. తిరిగి రథాన్ని ఆలయంలోకి స్వామివారిని తీసుకువచ్చారు. రథం ముందుకు కథలడానికి గట్టి బందోబస్తు చర్యలు భక్తులకు ఇబ్బంది. కలుగకుండా డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో సిఐ సుధాకర్,నీలం రవి ఎస్సై గీత తదితరులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. విద్యుత్ అంతరాయము కల్గకుండా తగు జాగ్రత్తలు ఏడీఈ సింధు శర్మ, ఏఈ శ్రీనివాస్, విద్యుత్ అధికారులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య, ఖకార్యనిర్వాహణాధికారి అనూష,తహసీల్దార్ వాహిదొద్దిన్, ఎంపీడీఓ సలీం, సర్పంచ్ లు ఆకుల రమేష్, కొలపాక రాద, , రినోవేషన్ కమిటీ సభ్యులు ఆలయ, అధికారులు రజనీకాంత్, , శివ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు పరిపాలనపై అవగాహన ఉండాలి

ఎంపీడీవో విజయలక్ష్మి

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:





గ్రామ పంచాయతీల బలోపేతం ,స్థానిక పరిపాలనలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని జగిత్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. విజయలక్ష్మి అన్నారు. మంగళవారం జగిత్యాల మండల పరిధిలోని అంబరిపేట గ్రామ రైతు వేదికలో 5 గ్రామాల వార్డు సభ్యులకు ఉద్దేశించిన 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, పారిశుధ్య నిర్వహణ, నిధుల వినియోగం, వార్డు సభ్యుల బాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. 5 గ్రామాల నుండి మొత్తం 50 మంది వార్డు సభ్యులు ఈ శిబిరానికి హాజరయ్యారు. మండల పంచాయతీ అధికారి వాసవి మాట్లాడుతూ, వార్డు సభ్యులు తమ పరిధిలోని సమస్యలను గుర్తించి, గ్రామ సభల ద్వారా వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో శిక్షకులు సంతోష్, అక్బర్ శ్రీనివాస్ వార్డు సభ్యులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తుకు పునాది ఉత్తమ జీవనశైలి మాత్రమే

లయన్: కెప్టెన్: డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు గట్టి పునాదిగా మనం ఆచరించే సమోన్నత జీవనశైలి, మనం పాటించే ఉన్నత అలవాట్లు మాత్రమే ఉపయోగపడుతుందని ప్రముఖ రచయిత, కాలమిస్టు, విశ్రాంత ప్రిన్సిపల్, వ్యక్తిత్వ వికాస నిపుణులు లయన్: కెప్టెన్: డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళ వారం లీడ్ ఇండియా2047 ఆధ్వర్యంలో ప్రభుత్వ పిమ్ శ్రీ జెపి పాఠశాల, వెంకట్రావ్ పేట, ప్రభుత్వ మైనారిటీ కళాశాల, ప్రభుత్వ సాంఘీక సంక్షేమ హాస్టల్, జగిత్యాల సమావేశ మందిరాల్లో వేరువేరుగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు విద్యను నమ్ముకొని పేదరికాన్ని జయించి దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాల్లో అధిరోహించాలంటే ఇప్పటి నుంచి మంచి అలవాట్లతో పాటు ఉత్తమ నడవడికను కలిగి ఉండి విద్యలో రాణించాలని తెలియజేయడం జరిగింది. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలంటే నేడు మనం చేస్తున్న స్మార్ట్ వర్క్ ఉపయోగపడుతుందని తెలుపుతూ దిశా నిర్దేశం చేయడం జరిగింది. తల్లితండ్రులు, ఉపాధ్యాయులను నమ్మిక ప్రతి ఒక్కరూ అనుకున్న స్థాయికి ఎదుగుతారని తెలిపారు. ప్రతి ప్రయత్నంలో మన పూర్వపు ఫలితాలకు అధిగమించి ఉత్తమ ఫలితాలను సాధించడం ద్వారా అగ్ర స్థానంలోకి చేరవచ్చని తెలిపారు. మనం పరిశీలిస్తున్న ప్రతి అంశం పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. గౌరవ అతిథిగా శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ తల్లితండ్రుల కలల్ని సాకారం చేయడానికి నడం బిగించాలని అన్నారు. ఈ ప్రోగ్రాంలో సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్స్ శ్రీమతి సుచరిత, రాళ్లబండి రవీందర్ రెడ్డి, లక్ష్మి ప్రసన్నలతో పాటు ఉపాధ్యాయులు, 500లకు పైగా విద్యార్థినీవిద్యార్థులు పాల్గొని ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు.



# జగిత్యాల వార్త

## శాతవాహన యూనివర్శిటీ ఫలితాలలో జగిత్యాల జెండా ఎగురవేసిన నలంద విద్యార్థులు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

నిన్న ప్రకటించిన శాతవాహన యూనివర్శిటీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో నలంద డిగ్రీ పిజి కళాశాల విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో ర్యాంకులు సాధించారు, వారిలో బి.ఎస్.సి విభాగంలో గొడిశెల నవ్య 9.84 జీపిఏ మేడిపెల్లి వర్షిణి 9.84 జీపిఏ, కొండ సిరి చందన 9.52 జీపిఏ, కొండ్ర కావేరి 9.48 జీపిఏ, రింష సానియా 9.16 జీపిఏ, అయేషా తస్వీర్ 9.12 జీపిఏ, జాడి దుర్గ ప్రసాద్ 9.08 జీపిఏ సిరిమళ్ళ వరలక్ష్మి 9.08 జీపిఏ, కొమురవెల్లి శ్రావణి 9.08 జీపిఏ, ముద్దాల అక్షయ 9.00 జీపిఏ బి.కామ్ విభాగంలో కొమ్మరాజుల శివచరణ్ 9.60 జీపిఏ, దనూరి హర్షిత 9.40 జీపిఏ, రాగిళ్ళ లాస్య 9.24 జీపిఏ, రింష 9.24 సాంబారి వైష్ణవి 9.08 జీపిఏ, సాతల వర్షిణి 9.00 జీపిఏలు సాధించారని తెలుపుటకు సంతోషిస్తూ విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ మరియు అధ్యాపకులు, తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## దుబ్బ రాజన్నను దర్శించుకున్న మాజీ మంత్రి

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండలంలోని పెంబట్ల కోనాపూర్ గ్రామంలోని దుబ్బ రాజన్న జాతర నేపథ్యంలో మంగళ వారం దుబ్బ రాజన్న ను మండల స్థానిక నాయకుల తో కలిసి దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం స్వామి ప్రసా దాన్ని వారికి అందజేశారు అయన తో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్రా రాంచంద్రా రెడ్డి, నాయకులు మసర్తి రమేష్, సర్పంచులు కొలపాక రాధ రాజు, ఆకుల రమేష్,అరుణ శేఖర్ నాయకులు ప్రసాద్ గౌడ్, రమేష్, బేర మహేష్, బాస మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రమైన జగిత్యాలలో కేసీఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ధరూర్ క్యాంప్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో కలిసి జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేశ్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వాల్మీకి ఆవాసం, యం సి హెచ్, వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మార్కుఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వోద్దినేని హరిచరణ్ రావు, వొళ్ళెం మల్లేశం, కౌన్సిలర్లు కోరు కంటి రాము,దేవేందర్ నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మద్నిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన సురభి శేఖర్ రావు తన మిత్రులతో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం వెళ్లి మొక్కులు పూజలు చేశారు. ఆయనతో పాటు పెద్దగొండ రాజేష్, జిట్టవేణి రమేష్, లోలపు సురేష్, తోకల రమేష్ పాల్గొన్నారు



కరీంనగర్ వార్త

## బాలల హక్కులకు చట్టమే రక్షణ కవచం...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

నేటి బాలలే రేపటి పౌరులని వారి హక్కులను కాపాడటమే సమాజ ప్రథమ కర్తవ్యమని బాలల రక్షణకు చట్టమే కవచంలా నిలుస్తుందని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు,న్యాయవాదులు అన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక ఎల్.ఎం.డి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' నినాదంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఆదేశాలతో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులైన న్యాయవాదులు మరియు ప్యానల్ అడ్వకేట్ లు పాల్గొని వివిధ కీలక చట్టాలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పసిప్రాయంలోనే పెళ్లిళ్ల పేరుతో ఆడపిల్లల జీవితాలను అంధకారం చేయవద్దని, బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ద్వారా అటువంటి అకృత్యాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. బాలలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నిరోధానికి ఉద్దేశించిన 'పోక్సో' చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి విముక్తి పొందే మార్గాలను ఈ సదస్సులో వివరించారు. ఉచిత న్యాయ సహాయంపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ చట్టంపై కనీస అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సభ్యులు న్యాయవాదులు పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్ర ప్రకాష్ రెడ్డి, ఏ. కిరణ్ కుమార్, ప్యానల్ అడ్వకేట్ లు బాలసుల శాంతి కుమార్, టి. అశ్విని,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శామీమ్ నాజ్ ఉపాధ్యాయులు పి. శ్రీనివాస్, ముంతాజ్ ఫాతిమా లు పాల్గొన్నారు.




## మాజీ సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండల కేంద్రం లో భారత రాష్ట్ర సమితి మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం రోజున నిర్వహించారు.చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో పార్టీకి సంబంధించిన వివిధ హోదా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి , నాయకులు రామోజు కృష్ణమాచారి, సన్నీల్ల వెంకటేశం, బెజ్జంకి రాంబాబు, పెనుకుల తిరుపతి, సాంబారి కొమురయ్య, కరివేద మహేందర్ రెడ్డి,ఆకవరం శివప్రసాద్, కత్తుల రమేష్, యాళ్ల జనార్దన్ రెడ్డి, శ్యామకూర సంపత్ రెడ్డి,ఎస్ కే సిరాజ్, బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్, సర్వర్ పాషా, అనుమాండ్ల సత్యనారాయణ, అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమ సారధి, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు నగరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మార్కెట్ రోడ్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు , జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ లో బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ వ్యూహకర్త, బంగారు తెలంగాణ రూపశిల్పి, అపర భగీరథుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని, కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షి ంచారు. నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థిస్తున్నామన్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్థానికులకు, బాటసారులకు పూల మొక్కల తో పాటు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రవీందర్ సింగ్, గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం నాయకులు, డివిజన్ ఇంచార్జీలు, నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఐఐటీ ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**

అల్ఫోర్స్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు ఐఐటీజేఈఈ (మెయిన్)-2026 తొలి విడత ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారనీ అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి పేర్కొన్నారు..విడుదలైన ఫలితాల్లో సిహెచ్. లక్షీ ్మ హాసిని 99.94 పర్సంటైల్ సాధించి అగ్రస్థానంలో నిలిచిందన్నారు. వి. శ్రేయాస్ రెడ్డి 99.83, కె. ధనుష్ 99.82, పటేల్ అక్షయ 99.74, బి. లిఖిత్ సాయి మరియు ఏ. సత్య వర్ధన్ 99.6 పర్సంటైల్‌లు సాధించారు. అలాగే జి. ఆశిష్ రెడ్డి 99.53, ఎన్. రత్న ప్రకాష్ 99.38, బి. శ్రీహాన్ 99.27, యు. అభినవ్ చౌదరి 99.25, ఎల్. ప్రణయ్నా రెడ్డి 99.13, వి. సుహాని 99.111 పర్సంటైల్‌లు నమోదు చేశారు. మొత్తం 99 పర్సంటైల్‌కు పైగా 12 మంది, 90 పర్సంటైల్‌కు పైగా 113 మంది విద్యార్థులు సాధించారు. పటిష్ట ప్రణాళిక, నిష్ణాత బోధన, క్రమమైన పర్యవేక్షణ ఫలితంగానే విజయాలు సాధ్యమయ్యాయని నరేందర్ రెడ్డి తెలిపారు. రెండో విడతతో పాటు ఐఐటీ అడ్వాన్స్‌డ్, నీట్, ఈఏఎంసెట్‌ల్లోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.




## కోరా పాఠశాలలో"గేమర్స్ గెలాక్సీ" సందడి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని కోరా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మంగళవారం "కోరా గేమర్స్ గెలాక్సీ" పేరుతో నిర్వహించిన ఆటల పోటీలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపాయి. నర్సరీ నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థుల కోసం మైండ్ గేమ్స్, ఫిజికల్ ఫిట్నెస్‌కు సంబంధించిన వివిధ పోటీలను నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎస్వీజేసి విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వంగల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా సమానంగా ముఖ్యమని, ఆటల ద్వారా మానసిక ఉల్లాసం మరియు శారీరక దృఢత్వం పెరుగుతాయని తెలిపారు. సమగ్ర అభివృద్ధి లక్ష ్యంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పిల్లల నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నేదునూర్ లో "స్నేహిత" పై అవగాహన

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

తిమ్మాపూర్ మండలం నేదునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు




స్నేహిత కార్యక్రమం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి,జిల్లా పిల్లల హెల్ప్ లైన్ సెంటర్ అధికారి సంపత్,జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ అధికారి రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్షి ్మ, వుమెన్ పోలీస్ కానిస్టేబుల్ అనూష, నేదునూరు సర్పంచ్ కనకం లక్షి ్మ, లక్షీ ్మదేవిపల్లి సర్పంచ్ చంద్రా రెడ్డి,స్కూల్ కమిటీ చైర్మన్ మంగ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీటి లక్ష ్మణ్ రావు, స్నేహిత ఇన్చార్జి శ్వేత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## హైనా దాడిలో పాడి లేగ దూడ మృతి

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**



చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామానికి చెందిన జీల శంకరయ్య అను రైతు పెంపక పాడి లేగ దూడపై హైనా దాడి చేసి చంపివేసిందని రైతు తెలిపారు. రైతు శంకరయ్య మాట్లాడుతూ ఎప్పటి లాగానే రాత్రి పొలం వద్ద లేగదూడను కట్టేసి మంగళవారం రోజు ఉదయం వెళ్లి చూసేసరికి లేగదూడ చనిపోయి ఉన్నట్లు గుర్తించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఫారెస్ట్ సెక్షన్ అధికారి శేఖర్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి హైనా దాడిలో మృతి చెందినట్లు నిర్ధారించారు. రైతు జీల శంకరయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

## సర్పంచ్ లకు జనరల్ ఓరియంటేషన్ ట్రైనింగ్
## అయిదు రోజుల పాటు కొనసాగనున్న శిక్షణ

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఆధ్వర్యంలో నూతనంగా గెలిచిన చిగురుమామిడి మండలం లోని పదిహేడు గ్రామాల సర్పంచ్ లకు అయిదు రోజుల పాటు జనరల్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని తిమ్మాపూర్ లోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేశారు. ఇందులో సర్పంచ్ లకు అయిదు రోజుల పాటు ఆదర్శ గ్రామాలుగా ఏ విధంగా తీర్చి దిద్దాలి, సర్పంచ్ విధులు, పంచాయతీ రాజ్ శాఖ నిబంధనలు, గ్రామ అభివృద్ధి లో సర్పంచ్ కీలక పాత్ర, ప్రభుత్వ నిధుల వినియోగం వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిసింది. తొలి రోజు శిక్షణ లో భాగంగా పదిహేడు గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నట్లు సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మార్క రాజ్ కుమార్ తెలిపారు.



# హుజూరాబాద్ డివిజన్‌లో..
# ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపితగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్‌ల ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలోని గాంధీచౌరస్తాలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు భారీ కేకును కట్ చేసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంనరతి కేసిఆర్ ఆయన రాష్ట్ర సాధనకు చేసిన కృషి, ఉద్యమచరిత్రను వారు గుర్తు చేసారు. ఆనాడు తెలంగాణ వచ్చుడో.. లేదా సచ్చుడో అన్న నినాదంతో కేంద్ర ప్రభుత్వాన్ని గడగడలాడించిన జాతిపితగా కేసిఆర్ పేరు సంపాందించుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధిస్తే.. నీళ్లు, నిధులు, నియమకాలు అందుతాయని నినాదంతో కోటి ఎకరాలకు పంట నీళ్ల అందించి, లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిధులు సమకూర్చడంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి నూతన కలెక్టరేట్ ప్రాంగణాలను నిర్మించి పాలన మార్గాన్ని సులభతరం చేసిన ఘనత కేసిఆర్‌దేనని వారు కొనియాడారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో జమ్మికుంట మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుతామని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు పొనగంటి రామూర్తి, కొలుగూరి సురంజన్, చింతల శ్రీనివాస్, కొలుగూరి సురేష్, మంద రాధ, పోలు దివ్య, పోల్నేని అజయ్, మైసశీరిష, బచ్చు మాధవి, పోల్నేని శిల్ప, మొలుగు ప్రణీత, చుంచు రమాదేవి, ఫెరోజ్‌లతో పాటు బిఆర్ఎస్ నాయకులు రాము, శ్రీనివాస్, తిరుపతిలతోపాటు పలువురు పాల్గొన్నారు.



### కేసిఆర్ బర్త్‌గే కానుకగా..
### జమ్మికుంట మున్సిపాలిటీని గిఫ్ట్‌గా ఇచ్చిన.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికలలో జరిగిన రాజకీయ.. ఎత్తులు, పైఎత్తులు వేరు.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగిన రసవత్తర రాజకీయ ఎత్తుగడలు వేరు. ఏదిఎమైనప్పటికి హుజూరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ఆయనలో ఉన్న మొండితనంతోనే.. తిమ్మిని బమ్మిని చేసి నెల రోజుల క్రితం బిఫాంల విషయంలో దూరం కొట్టిన వారిని రాజకీయ ఎత్తుగడల్లో భాగంగానే దగ్గరకు తీసుకుని అందనంత ఎత్తులో కూర్చుండబెట్టిన ఘనత ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికే దక్కుతుంది. ఎన్నికల సమయంలో ఎందరికో.. నువ్వే చైర్మన్.. మీరే చైర్మన్ అంటూ ఎంతో మందికి హామీలు ఇచ్చిన ఆయన అంతరంగంలో ఉన్న వ్యక్తికే మున్సిపాలిటీ చైర్మన్‌గిరి కట్టబెట్టారని జమ్మికుంట ప్రజలు బాహటంగా అంటున్నారు. మూడు రోజుల పాటు తన పార్టీ తరుపున గెలిచిన 12మంది మున్సిపల్ కౌన్సిలర్లను కాపాడడంలో అతలాకుతలమైనప్పటికి అప్పటికే చేజారిపోయిన వారిని సైతం ఏం మంత్రం వేసాడో.. ఏ హామీలు గుప్పించాడో.. స్వతంత్ర్య అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిచిన వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ గూటిలోకి చేరుకోవడంతో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గిరి మెరాకిల్‌గా మారిపోయింది. అష్టకష్టాలు పడి బిఆర్ఎస్ పార్టీ జెండాను జమ్మికుంట మున్సిపాలిటీపై ఎగురవేసి కాంగ్రెస్, బిఆర్ఎస్ పొత్తుల చైర్మన్‌గా ఎక్కడ ముద్ర పడుతుందోనన్న అనుమానంతో ముందస్తుగానే చైర్మన్‌గా ఎంపికైన మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్) మెడలో బిఆర్ఎస్ కండువా కప్పి మీడియా ముందు కేసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ ఒక్క మాట పలికించిన ఘనత ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికే దక్కింది. అంతటితో అగకుండా సోమవారం రాత్రి వరకు మున్సిపాలిటీ పాలకవర్గాన్ని హైద్రాబాద్ తీసుకెళ్లి రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుకు పరిచయం చేసి, ఆయనతో వారికి సన్మానం చేయించారు. మంగళవారం ఉదయం బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ విజయోత్సవాన్ని కేసిఆర్‌కు కానుకగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అందజేసారు. జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో భారీ ఎత్తున స్థానిక గాంధీచౌరస్తా వద్ద కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించగా, హుజురాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేసిఆర్ జన్మదిన వేడుకలు సాధాసీదాగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి లౌకికం, సమయస్ఫూర్తి, తనలో ఉన్న మొండితనాన్ని ప్రదర్శించి, ఒకటి అధికార కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ మున్సిపాలిటీని కైవసం చేసుకోగా, దానికి సరిసమానంగా జమ్మికుంట మున్సిపాలిటీని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ముందు శభాష్ అనిపించుకున్నాడు.





# విద్యార్థులకు పాఠ్యాంశాలను
# సృజనాత్మకంగా బోధించాలి

## -- కలెక్టర్ స్నేహ శబరీష్...

**కమలాపూర్, ప్రభాత వార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు సృజనాత్మకంగా బోధించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల హాజరు వివరాలు తెలుసుకొని, ముఖ గుర్తింపు విధానంలో హాజరు నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఆరు, పదో తరగతుల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడి బోధన విధానంపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. లెట్స్ ఎన్‌రిచ్ ఇంగ్లీష్ పాఠ్యాంశ బోధనను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల ఆంగ్ల ప్రావీణ్యంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు విద్యార్థులకు స్పష్టంగా అర్థమవుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో కూడా అన్ని తరగతులను పరిశీలించిన కలెక్టర్, ఐదో తరగతి విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడించి వారి పఠన నైపుణ్యాలను పరీక్షించారు. పాఠశాల ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, వంట గది, మరుగుదొడ్ల నిర్మాణ స్థితిని పరిశీలించారు. అసంపూర్తిగా, నిరుపయోగంగా ఉన్న నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వాటి వివరాలపై రెండు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని డీఈఓను ఆదేశించారు. క్లాస్‌రూమ్‌లు అందుబాటులో ఉన్నప్పటికి విద్యార్థులను బయట కూర్చోబెట్టడం సరికాదని హెచ్చరించారు. పాఠశాల వాతావరణం పరిశుభ్రంగా, సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యతపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు ఆంగ్ల భాషలో పట్టు సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదాల సరైన ఉచ్చారణ, అర్థ వివరణతో పాటు ఆంగ్ల పదాలను తెలుగులో సరిగ్గా అనువదించి బోధించాలని తెలిపారు. విద్యార్థులు చదివింది అర్థం చేసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఈవో ఎల్.వి. గిరి రాజ్ గౌడ్, తహాశీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, ఎంఈఓ శ్రీధర్, సిఆర్పి లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







## హుజూరాబాద్ వార్త



# ఆపరేషన్ సక్సెస్.. బట్ పేషంట్ డెడ్..
# దటీజ్ డాక్టర్ సురంజన్..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజల్లో ఆయన ఒక గొప్ప పేరున్న డాక్టర్ కొన ఊపిరితో చావు బ్రతుకుల మధ్య ఆ వైద్యుని ఆసుపత్రికి వెళితే సురక్షితంగా ప్రాణాలతో తిరిగివస్తారు. అన్న మంచిపేరున్న ఆయనే డాక్టర్ సురంజన్ రాజకీయ ఆపరేషన్‌లో సక్సెస్ అయ్యారు. బట్ పీఠాన్ని దక్కించుకోవడంలో ఫేల్ అయ్యారు. దీనితో జమ్మికుంట పట్టణంలో గత మూడు రోజులుగా ఆపరేషన్ సక్సెస్ బట్ పేషంట్ డెడ్ అంటూ ప్రజలు చర్చోపచర్చలుగా చర్చించుకుంటున్నారు.



డాక్టర్ సురంజన్ ఆయన సతీమణి 24గంటలు హాస్పిటల్‌లో బిజీబిజిగా పేషంట్లతో సంవత్సరం పొడవున కాలం గడుపుతు ఉంటారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల నుండి బిల్లులు ఎంత వేసిన.. రోగులు ఇచ్చినంతనే తీసుకుంటారు. పేదల డాక్టర్ పేరున్న డాక్టర్.. మంచి డాక్టర్‌గా సామాజిక కార్యక్రమాలకు చేయుతనిచ్చే డాక్టర్ ఒక్కసారిగా రాజకీయ అవతారం ఎత్తారు. వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అసలు రాజకీయ చదరంగా అక్కడే మొదలైంది.. జమ్మికుంట మున్సిపాలిటీ రిజర్వేషన్‌లలో ఎస్సి జనరల్ కావడంతో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి 16వ వార్డులో పోటీ చేసి గెలిచి, మున్సిపల్ చైర్మన్ పదవి దక్కించుకోవాలన్న కోటి ఆశలతో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారం రోజుల పాటు ఇంటింటా ప్రచారం వాడివేడిగా నిర్వహించారు. ఇంతలో ఏం జరిగిందో ఏమో.. డాక్టర్ ఒక్కసారి తమరితో మాట్లాడాలి..? తమరోస్తారా.. నన్నే రమ్మంటారా..? ఒక్క ఫోన్ కాల్‌తో ఆయన బయట అడుగుపెట్టాడు. 24గంటల్లోనే కాంగ్రెస్ పార్టీ కండువా పక్కనపెట్టి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవడంతో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అభ్యర్థి డాక్టర్ సురంజన్ అన్న వదంతులు హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా ఆనోట.. ఈనోట వ్యాపించాయి.. ఆయన యధావిధిగా 16వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తలలు పండిన నేతల మీద గెలుపొందారు. రాజకీయ శిబిరానికి తరలివెళ్లారు. రెండు రోజుల తర్వాత శిబిరం నుండి వారి పార్టీ సభ్యులతో మున్సిపాలిటీకి చేరుకున్నారు. ఏం జరిగిందో ఎమో.. మున్సిపల్ వార్డు కౌన్సిలర్‌గానే మిగిలిపోవడంతో.. రాజకీయాలలో డాక్టర్ సురంజన్ పొలిటికల్ ఆపరేషన్ సక్సెస్ బట్ పేషంట్ డెడ్‌గా మారిపోయింది. దీనితో డాక్టర్ సురంజన్ ఆశలు అడియాశలు అయ్యాయి. కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యాడు.. బిఆర్ఎస్ పార్టీకి దగ్గరయ్యాడా..? దగ్గరదగ్గరగా ఉన్నాడా..? దూరం పోవడానికి దగ్గరయ్యాడా..? పట్టణంలో చర్చోపచర్చలు జరుగుతున్నాయి.

# ఘనంగా మాజీ సిఎం కేసిఆర్
# జన్మదిన వేడుకలు...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72 వ జన్మదిన వేడుకలు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండలములోని సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఆయన పదవి కాలములో రాష్ట్రాభివృద్ధి, రైతు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దాసారపు సరోజన రాజేంద్ర ప్రసాద్, జడల రమేష్, మ్యాడగోని తిరుపతి, మండల కుమార్, గాజుల శంకర్, సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ళపల్లి మహేష్ తో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి కృషి

## మున్సిపల్ చైర్మన్ మల్లన్నకు సత్కారం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్న అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూగిళ్ల మల్లన్న ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావుకి శుభాభినందనలు తెలియజేస్తూ, మల్లన్నను బొడ్డుపల్లి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లన్నకు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి స్వీట్లు తినిపించారు. అనంతరం బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మల్లన్న గత 30 సంవత్సరాలుగా ప్రజాప్రతినిధిగా, వైస్ చైర్మన్‌గా పెద్దపల్లి పట్టణ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా ఆయన నిరంతరం శ్రమిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చింతకుంట



విజయ రమణారావు సహకారంతో పట్టణంలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, పరిశుభ్రత, మంచినీటి సౌకర్యం, వీధి దీపాల వంటి మౌలిక వసతుల కల్పనలో మల్లన్న తనదైన ముద్ర వేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి రవి, తిర్రి శ్రీనివాస్, నక్క సంతోష్, నక్క సతీష్, ముక్కెర రాజేశం తదితరులు పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలను తెలియజేశారు.

# అధ్యక్షుడి తొలగింపు చెల్లదు

## హైకోర్టు ఉత్తర్వులతో పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లకిడి భాస్కర్ పునరుద్ధరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనపై జరిగిన సస్పెన్షన్ వేటు చెల్లదని హైకోర్టు స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చిందని, తదుపరి ఎన్నికలు జరిగే వరకు తానే అధ్యక్షుడిగా కొనసాగుతానని లకిడి భాస్కర్ వెల్లడించారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 25 ఏళ్లుగా న్యాయవాదిగా సేవలందిస్తూ, బార్ అసోసియేషన్ కార్యవర్గంలో ఆరు సార్లు కార్యదర్శిగా మరియు అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించిన తనపై కొందరు కుట్రపూరితంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాఘవాపూర్ శివారులో చేపట్టే ఒక నిర్మాణానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాననే అసత్య నెపంతో, ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా, కనీస వివరణ కోరకుండా ఏకపక్షంగా తన సభ్యత్వాన్ని ఏడాది పాటు సస్పెండ్ చేయడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. తనకు సమాచారం లేకుండానే అనధికారికంగా సమావేశం నిర్వహించి, ఉపాధ్యక్షుడిగా ఉన్న ఠాకూర్ అజయ్ క్రాంతిసింగ్ ను అధ్యక్షునిగా నియమించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ అక్రమ తీర్మానాన్ని సవాలు చేస్తూ తాను హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం తనకు అనుకూలంగా తీర్పునిచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో అడ్వకేట్ బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు గౌరిశెట్టి సత్యనారాయణ, పుట్ట రవి, సీనియర్ న్యాయవాది దోనేటి కిష్టయ్య, వంగల రవీందర్, కోంగ్ర నారాయణ, బూర్ల వంశీకృష్ణ, ఠాకూర్ రఘువీర్ సింగ్ తదితరులు పాల్గొని భాస్కర్ కు మద్దతు తెలిపారు.

# ఘనంగా మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు

శ్రీ రావుల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ శ్రీ రావుల మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి (1,00,000/) లక్ష రూపాయల విరాళం అందజేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, బాణసంచా కాల్చి, జూలపల్లి మండల ప్రజల పక్షాన, బిఆర్ఎస్ పార్టీ పక్షాన కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నిరంతర శ్రామికుడు, కెసిఆర్ జన్మదిన సందర్భంగా శ్రీ రావుల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు గాను, ఆలయ కమిటీకి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు. దైవ సమానులు కెసిఆర్‌కి ఆ మల్లన్న దేవుని ఆశీస్సులు ఉండాలనే ఉద్దేశంతోనే, యాదవ సంఘ సభ్యుల కోరిక మేరకు ఈ కార్యక్రమం చేపట్టామనీ తెలియజేస్తూ, గత బిఆర్ఎస్ పార్టీ పాలనలో జూలపల్లిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామనీ, అందులో భాగంగానే



వివిధ గ్రామాల దేవాలయాల అభివృద్ధి జరిగిందనీ, గుర్తు చేస్తూ, కెసిఆర్ నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, వారు రానున్న కాలంలో మళ్లీ అధికారం చేపట్టి, మరోసారి వారిని ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పొలగాని సతీష్, పూరెల్ల గంగయ్య గౌడ్, చొప్పరి శేఖర్, రేషవేని మల్లేశం, కొత్త శ్రీధర్, కత్తెర్ల రాయమల్లు, సర్పంచులు తొగరు శ్రీనివాస్, మెండ తిరుపతి, సూర ప్రభుదాస్, మచ్చ యాదగిరి, వీసారపు వెంకటేశం, పొట్టాల మల్లేశం, మొగురం రమేశ్, తమ్మడవేణి మల్లేశం, కత్తెర్ల శ్రీనివాస్, కృష్ణమూర్తి, యాదవ సంఘం అధ్యక్షులు కొమ్మ ఐలయ్య, మెండ మల్లేశం, మల్లెత్తుల మల్లేశం, మల్లెత్తుల నర్సయ్య, మారం వెంకటరమణ, దారవేని లింగయ్య, ఆవుల ఐలయ్య, నాయకులు మద్దెల నరేశ్, ఎండి. అంకూస్, నల్లతీగల సతీష్, వేల్పుల సందీప్, మడ్డి శ్రీనివాస్, అబ్బుమియా తదితరులు పాల్గొన్నారు.

# కరాటే మొండయ్యకు పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రముఖ కరాటే శిక్షకుడు మొండయ్య ఇటీవల ప్రమాదవశాత్తు కాలుకు ఫ్రాక్చర్ కావడంతో ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. వైద్యుల సూచన మేరకు కొద్ది వారాలు పూర్తిస్థాయిలో విశ్రాంతి అవసరమని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ కరాటే డో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్యాల రామస్వామి మంగళ వారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. మొండయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కరాటే రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, శిష్యులకు మార్గదర్శకుడిగా నిలిచిన మొండయ్య త్వరలోనే మళ్లీ శిక్షణలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (143) పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ విలాసాగరపు శ్రీనివాస్, అడవి శ్రీ రాంపూర్ మొగిలి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వారు కూడా మొండయ్యకు ధైర్యం చెప్పి, క్రీడారంగంలో ఆయన సేవలు ఇంకా కొనసాగాలని అభిలషించారు. మొండయ్య గత కొన్నేళ్లుగా కరాటే శిక్షణ ద్వారా పలువురు యువతను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన త్వరగా కోలుకోవాలని కరాటే క్రీడాకారులు, శిష్యులు కోరుకుంటున్నారు.

# పెద్దపల్లి వార్త



# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధికి బాటలు వేయాలి

## -బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రామగుండం 32వ డివిజన్ కార్పొరేటర్‌గా ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన తోట మమత కుమారస్వామి దంపతులను బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మంగళవారం ఎన్టీపీసీలోని వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, ప్రజలు పెద్ద ఎత్తున నమ్మి మీకు బాధ్యత అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకతతో కూడిన ప్రజాసేవను అందించాలని సూచించారు. అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆమె కార్పొరేటర్ దంపతులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షులు మిట్టపల్లి సతీష్, నాయకులు గాండ్ల ధర్మపురి, సిలివేరి అంజి కుమార్, కందుల పోచం తదితరులు పాల్గొని, కార్పొరేటర్ తోట మమత డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షి ంచారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:




మండలంలోని జాఫర్ ఖాన్ పేట్ గ్రామంలో మంగళవారం మండల విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట నిర్వహించామని శాఖ తరపున ఎలాంటి సమస్యలు ఉన్న మాకు తెలియజేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్, ఉప సర్పంచ్ తిప్పని శ్రావణి శ్రవణ్, వార్డ్ మెంబర్లు ఆనంద్, రాజ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ శంకర్, లైన్ ఇన్స్పెక్టర్ దస్తగిరి రాకేష్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్ల కనకయ్య యాదవ్, సంకేండ్ల లక్ష్మి నర్సయ్య, పూరెల్ల గంగయ్య, కొండపల్లి కృష్ణమూర్తి, కల్లేపల్లి అంజయ్య, మద్దెల నరేష్, వార్డు సభ్యులు కల్లేపల్లి పోశాలు, ఆషాడ సంపత్, కల్లేపల్లి లచ్చయ్య, మాజీ ఎంపిటిసి కత్తెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## అనాథ శవ దహన సంస్కారాలకు ఆర్థిక చేయుత

చొప్పదండి ,ప్రభాతవార్త:



చోప్పదండి పట్టణానికి చెందిన అనాథ వ్యక్తి విశ్వనాథ్ మంగళవారం మృతిచేందాడు.ఆయన దహానసంస్కారాల ఖర్చుకు సింహాచలం తులసి ప్రభాకరచార్యులు 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. నలుబై ఏళ్ల క్రితం అనాథగా చోప్పదండి పట్టణానికి వచ్చిన విశ్వనాథ్ స్థానిక వతన్ హోటల్ లో చాలకాలం పనిచేశాడు. రహిమ్ అనే వ్యక్తి కి రైల్ల లో దోరికిన విశ్వనాథ్ ఆలనపాలన ఆయనే చూశాడు. ఆయన మరణించిన తర్వాత హోటల్ యజమాని ఆబిద్ ఆలీ ఆలనపాలన చూసుకున్నాడు. రోడ్డు వేడల్పులో హోటల్ మూతపడింది.ఏవరో ఒక్కరు ఇచ్చిన ఆహారం తో బతుకువేళ్ళాదీశాడు.మంగళవారం అనారోగ్యం తో మృతిచేందాడు.హిందు పద్ధతిలో దహనసంస్కారాలు చేయాటానికి చోప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు సింహాచలం తులసి ప్రభాకర్ ఆర్థిక చేయుత అందించాటాన్ని పలువురు అబినందించారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలి

రామడుగు ప్రభాతవార్త:



ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని వెదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుకె.రాజమోళి అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో పదో తరగతి విద్యార్థుల సీసీఈ బుక్స్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర, సమగ్ర మూల్యాంకనం అనేది విద్యార్థుల విద్యా, సహవిద్యాంశాల సమగ్ర వికాసాన్ని అంచనా వేసే ఆధారితమని, సీసీఈ విధానంతో బట్టీ చదువులను తగ్గించి, ఏడాదంతా చిన్న చిన్న పరీక్షలు, నిత్యకృత్యాల ద్వారా నిరంతరం మూల్యాంకనం చేస్తూ విద్యార్థులపై వార్షిక పరీక్షల ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి, సమగ్ర వికాసానికి, సృజనాత్మకతకు తోడ్పడుతుందన్నారు. ఈ విధానం కేవలం మార్కుల కోసం కాకుండా విద్యార్థి నిజమైన అభ్యాసం, పెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో టీం మెంబర్లు కె.దయాకర్, ఎం.వనజాదేవి, స్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు రాగంపేట విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులుసిరవేణి హరిప్రియ యాంసాని చాయాశ్రీ,మునిగాల శ్రీకర్రాష్ట్రస్థాయి 2వ ఎడిషన్ సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్ కుమార్ తెలిపారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ టోర్నమెంట్ హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియం లో ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి సీఎం కప్ ఆట్యా పాట్యా ఛాంపియన్ షిప్ లో బాలుర జట్టులో మునిగాల శ్రీకర్, బాలికల జట్లులో సిరవేణి హరిప్రియ, యాంసాని ఛాయాశ్రీలు పాల్గొంటారని ఆయన తెలిపారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు .దినకర్ గ్రామ సర్పంచ్ మామిడి రాజేశం మండల విద్యాధికారి .మోహన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ .అజిత, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

గంగాధర,ప్రభాత వార్త :



తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసిఆర్ జన్మదిన వేడుకలను గంగాధర చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధకులు కీర్తిగరించిన మహోన్నత వ్యక్తి కెసిఆర్ ప్రజా రైతు సంక్షేమమే లక్ష ్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నతుడిగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కెసిఆర్ అన్నారు ఇక్కడ మండల బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాధ అంత్యక్రియలకు కొట్టే చందు ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన అనాధ వ్యక్తి మృతి చెందడంతో ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు కొట్టే చందు ఈ మేరకు చొప్పదండి కి చెందిన విశ్వనాధ్ మంగళవారం మృతి చెందడంతో ఆయనకు అంతక్రియలు చేసేందుకు సామాజిక దృక్పథంతో ముందుకు వచ్చి 2500 నగదును అందజేశారు ఈ సందర్భంగా కొట్టే చెందును పలువురు అభినందించారు

## జూనియర్ కళాశాల వేరే ప్రాంతానికి మార్చాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వేరే ప్రాంతానికి మార్చాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం కు వినతి పత్రం అందజేస్తారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల బస్టాండ్ కు దూరంగా ఉండడం వలన విద్యార్థులు సకాలంలో కళాశాలకు రాలేకపోతున్నారు అని తెలిపారు అడ్మిషన్ల సంఖ్య కూడా దూరంగా ఉండటంతో తగ్గుతుందని పేర్కొన్నారు బస్టాండ్ ప్రాంత సమీపంలో ఉంటే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శరత్ కుమార్ గణిత ఉపన్యాసకులు ఐలయ్య పలువురు ఉపన్యాసకులు సిబ్బంది పాల్గొన్నారు

## గురుకులాల్లో 5,6,9 తరగతుల్లో ప్రవేశ పరీక్ష

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

తెలంగాణ సాంఘీక సంక్షేమ సొసైటీ గురుకులాల్లో 202627విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, 6వ తరగతి, 9వ తరగతుల్లో మిగిలిన సీట్ల కొరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష టీజీసెట్ 2026 ఫిబ్రవరి 22వ తేదీన నిర్వహించ బడుతుందని పరీక్ష కోసం ఆన్ లైన్లో అప్లై చేసుకోవాలని, వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల జగిత్యాల జిల్లా సమన్వయ అధికారి బండి బాబు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

## అంజన్న ఆలయానికి అమావాస్య ఎఫెక్ట్

మల్యాల/ ప్రభాతవార్త



రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్ర మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం మంగళవారం అమావాస్య ఎఫెక్ట్ వల్ల రద్దీ తగ్గిపోయింది, ఆలయానికి ప్రతిరోజు భక్తుల రద్దీ ఉంటుండగా, అందులో సాధారణ రోజుల కంటే ప్రతి మంగళ, శనివారం రోజుల్లో శ్రీ స్వామివారి దర్శనానికి అత్యధికంగా భక్తులు తరలివస్తారు, అయితే ఈ మంగళవారం అమావాస్య తోడు కావడంతో అమావాస్య సెంటిమెంట్ వల్ల భక్తులు లేక ఆలయం బోసిపోయింది, ఎప్పుడైనా భక్తుల రద్దీ తో ఉండే ఆలయ క్యూ లైన్లు, ఆలయ పరిసరాలన్నీ భక్తులు లేక బోసిపోయాయి, వాహనాల రద్దీతో సతమతం అయ్యే ట్రాఫిక్ జామ్ లేకుండా పార్కింగ్ స్థలం నిర్మాణస్యంగా మారింది,ఆలయ ప్రాంగణం ఖాళీగా దర్శనమిచ్చింది, అయితే ,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం దర్శనం చేసుకున్న భక్తులు మాత్రం కొందరు తిరుగు ప్రయాణంలో కొండగట్టుకు వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకుని వెళ్ళిపోయారు,

## రామకోటి పుస్తకాలకు విశేష ఆదరణ

### రామకోటి నిర్వహణ కన్వీనర్ చీకట్ల లచ్చయ్య

చొప్పదండి, ప్రభాతవార్త:



రామకోటి పుస్తకాలను రాసేందుకు భక్తుల నుండి విశేష స్పందన లభిస్తుందని రామకోటి నిర్వహణ కన్వీనర్ ఉత్తమ గాయకులు చీకట్ల లచ్చయ్య , భక్తాంజనేయ దేవస్థానం ఆలయ చైర్మన్ ఎలిగేటి దామోదర్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని భక్తాంజనేయ దేవాలయంలో మంచిర్యాల్ జిల్లాకు చెందిన పలువురు భక్తులు రామకోటి పుస్తకాలు కావాలని కోరడముతో వారు 50 పుస్తకాలను అందించి మాట్లాడారు రామకోటి రాసేందుకు భక్తులు ముందుకు రావడం అర్షనీయమని అన్నారు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటే మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు శ్రీరాముని కరుణ కటాక్షాలు అందరికీ కలుగుతాయని తెలిపారు పుస్తకం రాసేటప్పుడు నిష్టతో భక్తితో ఏకాగ్రతతో రాయాలని సూచించారు ఈ కార్యక్రమంలో భోగా కృష్ణ హరి సుర వైకుంఠం కళ్యాణపు నాగరాజు మరియు శ్రీ జ్ఞాన సరస్వతి సేవాదళం సభ్యురాలు దండే రమాదేవి గుర్రం జయప్రద పెంచికల రమాదేవి భీమనాతిని విజయ పశ్చినూరి మాధవి గుర్రం తిరుమల సూర రాజమణి పెద్ది రేణుక సిరిపురం లావణ్య సుజాత తదితరులు పాల్గొన్నారు

## అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితర

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని అయ్యప్ప కిరాణం ముందు శ్రీ అన్నపూర్ణ సేవా సమితి కరీంనగర్ చొప్పదండి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు అన్నపూర్ణ సేవా సమితి ప్రతినెల అమావాస్య రోజున అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు అందులో భాగంగా చెప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల అయ్యప్ప కిరాణం ముందు అన్న ప్రసాద్ అన్న వితరణ నిర్వహించగా సుమారు 300 మందికి పైగా పాల్గొని అన్నప్రసాద వితరణ లో భాగస్వాములు అయ్యారు ఆర్యవైశ్య సంఘం నాయకులు వచ్చిన వారికి వడ్డెన చేసి అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు.

# శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలి

## -ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
## -మర్రిమడ్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్లు శరవేగంగా నిర్మించి, గడువులోగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో ఏనుగుల భగవాన్ రెడ్డి,నిమ్మపల్లి గ్రామంలో విక్కుర్తి రేణు!!కఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు నత్త నడకన సాగడంతో అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు.మండలానికి మొత్తం 577 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 460 ఇండ్లకు ముగ్గు పోయగా, బేస్ మెంట్ లెవెల్ లో 401 ఇండ్లు, 325 ఇండ్లు గోడల వరకు, 287 ఇండ్లు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని హౌసింగ్ అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముగ్గు పోసిన వారి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు,అక్కడి నుంచి స్లాబ్ లెవెల్కు,తుది దశ పనులు పూర్తి చేసేలా ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ



సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశం కావాలని సూచించారు. లబ్దిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. సరైన ధరకు వచ్చేలా హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు,వడ్రంగి ఇతర పని వారితో మాట్లాడి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ,హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.



## వరి పంటలో బ్లాస్ట్ రైస్ వ్యాధి లక్షణాల గురించి సూచనలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలో ని పలు గ్రామాల్లో వరి పంటలో బ్లాస్ట్ రైస్ వ్యాధి గురించి మండల వ్యవసాయ అధికారి ఎంఏఓ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ లు సంయుక్తంగా పంట పొలాలను సందర్శించారు ఈ సందర్భంగా రైతులతో సమావేశమై బ్లాస్ట్ వ్యాధి నివారణకు తక్షణ చర్యలు తీసుకో వాలని సూచించారు ముఖ్యంగా ట్రై సైక్లో జల్ 75శాతం 0.6 గ్రాములు లీటర్ లేదా ఐసో ప్రోతి యో లన్ 40శాతం,1.5 మిల్లీమీటర్లు / లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి పిచికారి సమయంలో సాముచిత మోతాదులో నీటిని వినియోగించి అవసరమైతే710 రోజుల వ్యవధిలో మళ్లీ పిచికారి చేయాలని తెలియజేశారు రైతులు పంట పొలాలను నిరంతరం పరిశీలిస్తూ అధిక నత్రజని ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని నీటి నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు వ్యాధి తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో రైతులు వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు ఇందులో భాగంగా వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం క్లస్టర్ లో గల రైతులందరూ పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో బిఆరఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. భీమన్న ఆలయం లో కోడె మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణ త్యాగాలకు తెగించి కేసీఆర్ తెలంగాణ సాధించారని అన్నారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. కేసీఆర్ నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, మాధాడి గజానంద రావు, కౌన్సిలర్ వాసాల శ్రీనివాస్, గూడూరి మధు, వెంకట రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త కోనరావుపేట:



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను కొనరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బిఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత తెలంగాణ నిర్మాత కెసిఆర్ అని బడుగు బలహీన వర్గాల కోసం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా నిలపారని అన్నారు ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి సర్పంచులు బొజ్జ మల్లేశం మంథని సంతోష్ మాజీ ఎంపీపీ చంద్రయ్య యూత్ అధ్యక్షులు శివతేజ రావు మాజీ సర్పంచులు వంశీ కృష్ణారావు గోపు పరశురాములు మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ భూమిరెడ్డి నాయకులు ఆరే మహేందర్ జీవన్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చందుర్తిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షులు మ్యకల ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, దేశానికే కెసిఆర్ ఆదర్శంగా నిలిచారన్నారు, అసాధ్యమన్న కాళేశ్వరం ప్రాజెక్టును సుసాధ్యం చేసి, ప్రతి ఎకరాకు నీరు అందించిన అపర భగీరథుడు అని కొనియాడారు.సంక్షేమ పథకాలు: మిషన్ భగీరథ, రైతు బంధు వంటి పథకాలతో కేసీఆర్ ప్రతి ఇంటి మనిషిగా మారారని కెసిఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజా సేవలో కొనసాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యువజన విభాగం, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

వేములవాడ వార్త

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త:



బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ జాతిపిత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి కేసీఆర్ పేద ప్రజలకు చేరువయ్యారని అన్నారు. తెలంగాణ వస్తుందో రాదో అన్న మీమాంసలో ఉన్న సమయంలో తెలంగాణ ప్రజలకు భరోసాగా నిలిచి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రభుత్వంలో ఉన్నా, లేకున్నా క్రమశిక్షణ కలిగిన క్రియాశీలక కార్యకర్తలుగా పార్టీకి ఎల్లప్పుడు అండగా ఉంటూ కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తామని తెలిపారు. కేసిఆర్ పుట్టినరోజు వేడుకల్లో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మానాల సర్పంచ్ బుర్ర శంకర్ గౌడ్, మాజీ ఎంపిపి గంగం స్వరూప మహేష్,మాజీ వైస్ ఎంపిపి పిసరి భూమయ్య నాయకులు దయ్యాల కమలాకర్,చెప్యాల గణేష్, దయ్యాల నారాయణ, ఉప్పులూటి గణేష్, అల్లూరి గంగారెడ్డి, నాగులపెల్లి రవీందర్, గొల్లెం నర్సింగ్, ఏనుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత కేసిఆర్ జన్మదిన వేడుకలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎదురుగట్ల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన వేడుకలు వేములవాడ మండల అధ్యక్షుడు గోసుకుల రవి గారి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి తర్వాత కేక్ కట్ చేసి గ్రామంలోని సోదరి సోదరిమణులకు సీట్ల పంపిణీ కార్యక్రమం మరియు పండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు మాజీ జెడ్పిటిసి ఏ శవాణి తిరుపతి నూకలమర్రి సర్పంచ్ నరేష్ మాజీ సర్పంచులు కటకం మల్లేశం జంకె శ్రీనివాసరెడ్డి పండుగ తిరుపతి పెండ్యాల తిరుపతి యామ తిరుపతి దేవరాజు పంపుల సుమన్ వెల్మ బాలిరెడ్డి కటకం చంద్రయ్య లక్ష్మణ్ లక్ష్మి మరియు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్ పెండ్యాల శంకర్ రామేశ్వర్ రెడ్డి బండారి శ్రీనివాస్ లెక్క మధు నితిన్ రెడ్డి యువజన విభాగం నాయకులు పసుల అంజి తిరుపతి పార్టీ సీనియర్ నాయకులు దొంతుల అంజని కుమార్ నరేష్ పరశురాం స్వామి నేదురు సంతోష్ యూత్ ప్రెసిడెంట్ వంగ ప్రవీణ్ బొల్లారం రమేష్ గోపు మధు రత్నాకర్ రెడ్డి గుడిసె దేవరాజు రవీందర్ రెడ్డి షఫీ నేరెళ్ల నరసయ్య మరియు టిఆర్ఎస్ పార్టీ పార్టీ అభిమానులు నాయకులు పాల్గొన్నారు

## లింగంపేటలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**చందుర్తి ప్రభాతవార్త:** చందుర్తి మండలం లింగంపేట,ఎన్గల్ గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు, లింగంపేట సర్పంచి కొక్కుల నరేష్,ఎన్గల్ మాజీ ఉపసర్పంచ్ కుసుంబ జనార్దన్ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు, ఈ సంద ర్భంగా కేక్ కోసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ జలగం కిషన్ రావు, మాజీ ఎంపీటీసీ రమేష్ రావు నాయకులు సుధాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మంథని వార్త

# తమ్ముడి గెలుపులో అన్న కీలక పాత్ర

## కలిసి వచ్చిన రైతు కుటుంబ నేపథ్యం

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డులో కౌన్సిలర్‌గా పోటీ చేసిన యువ న్యాయవాది ముస్కుల సహేందర్ రెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించి తమ్ముడిని విజయ తీరాలకు చేర్చిన ఘనత అన్న కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డికి దక్కింది. కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి సోదరుడు సహేందర్ రెడ్డి న్యాయవాదిగా మంచి పేరు ఉంది న్యాయవాద వృత్తిలో నిబద్ధత తో కొనసాగుతూ మంత్రి శ్రీధర్ బాబు కు అత్యంత సన్నిహితుని గా ఉన్న సహేందర్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబుకు లీగల్ టీం సభ్యులుగా కూడా కొనసాగుతున్నాడు. ప్రత్యక్ష రాజకీయాల్లో లేకున్నను ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న తన సోదరుడు జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి తన సోదరుడికి ఐదవ వార్డ్ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా టికెట్ ఇప్పించుట లో సఫలీకృతులయ్యారు. ఐదవ వార్డు భౌగోళిక పరిస్థితులు పూర్తిగా అవగాహన కలిగి ఉన్న సురేందర్ రెడ్డి అక్కడ ఎక్కువ శాతం రైతులు ఉండటం సురేందర్ రెడ్డి కిసాన్ సెల్ చైర్మన్ గా ఉండటం తో పాటు ఆ కుటుంబం నేపథ్యం కూడా పూర్తిగా వ్యవసాయం పైనే ఆధారపడి ఉండటం కలిసి వచ్చిన అంశంగా మారింది. 5వ వార్డు పరిధిలోని కూచ్ రాజ్ పల్లి, శ్రీరాంనగర్, గొల్ల గూడం తదితర ప్రాంతాలలో వ్యక్తిగతంగా ఇంటింటికి పరిచయాలు ఉన్న సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు సలహాలు సూచనల మేరకు ప్రచారంలో ముందుకు సాగారు. వార్డు పరిధిలో ని సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు ద్వారా అక్కడికక్కడే పరిష్కారం చేస్తూ వార్డు ప్రజలకు చేరువయ్యారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల ప్రజలను పార్టీ శ్రేణులను ఏకం చేసి అందరి మన్నలను పొంది తన సోదరున్ని వార్డు కౌన్సిలర్ గా గెలిపించు కోవడంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆశీస్సులతో తన సోదరుని మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడంలో సురేందర్ రెడ్డి కీలకపాత్ర పోషించారు. కాగా తమ్ముడు గెలుపు లో అన్న కృషి కీలకంగా ఉందని పలువురు అభినందిస్తున్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం పోలీస్‌స్టేషన్ పరిధిలో పన్నూర్ క్రాస్‌రోడ్డులో మంగళవారం రామగిరి పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు, పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ స్వామి మాట్లాడుతూ, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, లింకులు వంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేవలం ఒక చిన్న నిరక్ష్యం వల్ల బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు మాయం అవుతున్న ఘటనలు ఎక్కువవుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి మాధ్యమాల ద్వారా వచ్చే సందేశాలను ధృవీకరించకుండా స్పందించవద్దని హెచ్చరించారు. అలాగే, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, అధికారిక యాప్‌లు మాత్రమే ఉపయోగించాలని, ఏవైనా మోసపూరిత కాల్స్ లేదా సందేశాలు వస్తే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ఓదెలు, రవీందర్ పాల్గొన్నారు.

## సింగరేణి సహకారంతో నల్ల చెరువుకు సాగునీరు

### ఆర్జీ। జీఎంకు కృతజ్ఞతలు

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణి సహకారంతో రామగిరి మండలంలోని ముస్త్యల గ్రామ రైతులకు సాగునీరు అందించేందుకు జెసిబి సహాయంతో మంగళవారం కాలువల ద్వారా నల్లచెరువుకు నీటిని మరలిస్తున్నారు. సింగరేణి ప్రభావిత గ్రామం కావడంతో ఆర్ జి వన్ జిఎం లలిత్ కుమార్, 11ఏ మైన్ ఏజెంట్, సహకారంతో 11ఏ మైన్ నుండి జెసిబి సహాయంతో కాలువ ద్వారా నీటి తో నల్ల చెరువును నింపి రైతులకు సాగునీరు అందించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్ జీ వన్ జిఎం లలిత్ కుమార్ కు, 11 ఏ ఏజెంట్ కు గ్రామ సర్పంచ్ సుంకరీ మహేందర్, ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ, తోపాటు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులుకొమ్మినేని రామచంద్ర రావు, జి శ్రీను, కొండ్ర అంజయ్య నల్లూరి శంకరయ్య సుందిళ్ల శంకరయ్య తదితరులున్నారు.



## నిరుపేదలకు చేయూత నివ్వడం అభినందనీయం

### హెల్పింగ్ హాండ్స్, లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి

### లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త:



నిరుపేదలకు చేయూత నివ్వడం అభినందనీయమని కమాన్పూర్ హెల్పింగ్ హాండ్స్, లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ అన్నారు. రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ కమాన్ పూర్ వారి సహకారంతో లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులను మంగళవారం పంపిణీ చేశారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్ మండలంలో మొత్తం 200 నిత్యవసర సరుకుల కిట్లు పంపిణీ చేయగా, అందులో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ విజ్ఞప్తి మేరకు 10 నిత్యవసర కిట్లు ఇవ్వగా క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ పండుగల సమయంలో సమాజంలోని నిరుపేదలకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చిన్న సహాయం కూడా వారి జీవితాల్లో పెద్ద మార్పు తీసుకురాగలదనీ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాం అని , విజ్ఞప్తి చేయగానే స్పందించి పదికిట్లు ఇచ్చిన హెల్పింగ్ హాండ్స్ టీం వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే లబ్ధిదారులు హెల్పింగ్ హాండ్స్ మరియు లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ , ఒర్రె సదయ్య, మేకల ఓదెలు, వార్డు సభ్యులు గోనెరాము, శ్రీకాంత్, హరీష్, సరోజన, గణేష్ ,కొమురయ్య, వెంకన్న, క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు

## భారీ మెజారిటీతో గెలుపొందిన మంథని నర్సింగ్‌కు ఘన సన్మానం

**జూలపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆశీస్సులతో పెద్దపల్లి 31 వ వార్డు కౌన్సిలర్‌గా భారీమెజార్టీతో గెలుపొందిన మంథిని నర్సింగ్‌ని జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కోరేపు సంపత్, గుండా సాగర్, మోదంపల్లి అజయ్ తదితరులు పాలుగోన్నారు.



## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలు రామగిరి మండలంలో మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాపరబోయిన భాస్కర్ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో జరగగా ముఖ్యఅతిథిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ జెడ్పిటిసి మేదరబోయిన శారద కుమార్ మాజీ వైస్ ఎంపీపీ కాపర బోయిన శ్రీదేవి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ పాత్ర చిరస్మరనియమని, తెలంగాణ రాష్ట్రాన్ని తన పాలనతో దేశంలోనే అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిపిన గొప్ప మహనీయుడని, తెలంగాణకు కెసిఆర్ పాలనే శ్రీరామరక్షా అని తెలంగాణలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లెల కిరణ్, చేలుకల జవహర్, భుఖ్య ఆశకుమారి, అసం తిరుపతి, బుద్దే ఉదయ్, గిటుకు శ్రీనివాస్, గద్దల శంకర్ మేడగొని రాజన్న, బర్ల శ్రీకాంత్, ఎండి ఇబ్రహీం, సల్పాల సదానందం, అశోక్, తొట్ల శ్రీనివాస్, బొంకూరి పోశం, తదితరులు పాల్గొన్నారు.

## కోవర్ట్‌లపై చర్యలకు అధిష్టానం సిద్ధం?

మంథని ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంథని మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి వెన్ను పోటు పొడిచే విధంగా కోవర్ట్ లుగా పని చేసిన వారిపై చర్యలు తీసుకునే విధంగా అధిష్టానం సిద్ధమైంది. మంథని మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్న తరుణంలో కొంతమంది వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ లోనే ఉండి ఆ పార్టీ అభ్యర్థులను ఓడించే విధంగా లోపాయకారిగా ప్రయత్నాలు చేశారని ఆయా వార్డు అభ్యర్థులు అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. తమ వెంటే తిరుగుతూ ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని చెప్పినట్లు ప్రయత్నం తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని వాటిని అధిష్టానం ముందు ఉంచుతున్నట్లు పలువురు అభ్యర్థులు అధిష్టానం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపైన అధిష్టానం సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. మంథని మున్సిపల్ పరిధిలో జరిగిన ఎన్నికల్లో వార్డుల వారీగా అధిష్టానం పార్టీకి నష్టం చేసిన వారిని గుర్తించి వారి పైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి అడుగులు వేస్తున్నట్టు తెలిసింది.

## వైద్య చికిత్స కోసం రూ. 1.50 లక్షల ఎల్ఓసీ అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మారుపాక భారతమ్మ వైద్య చికిత్స నిమిత్తం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రూ. 1,50,000 ఎల్ ఓసీ మంజూరు చేయించారు. భారతమ్మ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల కోసం మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సీఎంఆర్ ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో రూ.1.50లక్షల ఎల్ ఓసీ మంజూరు కాగా హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఈ ఎల్ ఓసీని మంత్రి ఆసుపత్రి వ్యక్తిగత సహాయకుడు భారతమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో మంత్రికి భారతమ్మ, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# రైతు సంక్షేమానికి మార్గదర్శి కేసీఆర్

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రైతు బాంధవుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారని భారత రాష్ట్ర సమితి గొల్లపల్లి మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో పాటు కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందించి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి రైతాంగాన్ని ఆర్థికంగా నిలబెట్టిన నాయకుడు కేసీఆర్ అని ఆయన కొనియాడారు. కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం తో పాటు మండలం లోని రాఘవపట్నం లో రాఘవపట్నం, గంగాదేవి ఆపిల్ గ్రామ శాఖల ఆద్వర్యం లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సాధించిన ప్రగతిని గుర్తుచేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి



మళ్లీ ప్రజా మద్దతుతో ముందుకు సాగుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి, రైతు సంక్షేమం కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీ నక్క శంకరయ్య, ఆవుల సత్తయ్య సర్పంచులు గోలి లక్ష్మీ గంగారెడ్డి, సిద్దెంకి లక్ష్మి మల్లారెడ్డి, సల్లూరి శోభన్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్, మండల యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, బిఆర్ఎస్వి అధ్యక్షులు ఆవారి చందు, ఒరగంటి అశోక్ రావు, మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి, నల్ల శ్యామ్, బలబత్తుల కిషన్, కచ్చు కొమురయ్య, రాగం శంకరయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ , వైస్ చైర్మన్ కంపల్లి హనుమాన్లు , కనుకుట్ల లింగారెడ్డి, నాయకులు మ్యాకల లింగ రెడ్డి, చిరంజీవి, రాజేందర్ రెడ్డి, ఎడమల మల్లారెడ్డి, బోయబోతు వనిత, కలకోట సత్యం, రాకేష్, కన్ను, వెంకటి, వెంకటేష్, బుర్ర తిరుపతి గౌడ్ , మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ కోఆర్డినేటర్ కాసాని గంగాధర్, ఉప సర్పంచ్ ఒరుగంటి మని సాయి , కాళ్ల చందు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన విద్యకై ప్రభుత్వ కళాశాలలో చేరండి

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకులు మల్లయ్య

గ్యొల్లపల్లి, ప్రభాతవార్త:

పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు నాణ్యమైన కళాశాల విద్య కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకులు ఏనుగుల మల్లయ్య సూచించారు. గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం మంగళవారం చిల్వాకోడూరు పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య ఉచితంగా లభిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, పుస్తకాలు ఉచితంగా అందజేస్తారని, అనుభవం కలిగిన అధ్యాపకుల ద్వారా బోధన జరుగుతుందని వివరించారు. అలాగే ఆన్‌లైన్ బోధన, టీవీ ప్యానెల్స్ ద్వారా ప్రత్యక్ష బోధనతో పాటు ఒత్తిడి లేని విద్యా విధానం అమలులో ఉందని తెలిపారు. కళాశాలలో యోగా, ధ్యానం, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు,



టెలిమానస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధ్యాపకులు విద్యార్థులకు తెలియజేశారు. గత విద్యా సంవత్సరంలో కళాశాల విద్యార్థులు మెడికల్, ఇంజనీరింగ్ సీట్లు సాధించిన విషయాన్ని కూడా వివరించారు. అందువల్ల విద్యార్థులు గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో చేరి అవకాశాలను వినియోగించుకోవాలని అధ్యాపకులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్యతో పాటు అధ్యాపకులు రాంప్రసాద్, సంతోష్ కుమార్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లోత్తునూరులో ఎడ్ల బండ్ల పోటీలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలం లోత్తునూర్ గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల పోటీలను నిర్వహించారు. గ్రామస్థులు, భక్తుల సమక్షంలో ఉత్సాహభరితంగా జరిగిన ఈ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ పోటీలలో మొత్తం 14 ఎడ్ల బండ్లు పాల్గొన్నాయి. నిర్వాహకులు జెండా ఊపి పోటీలను ప్రారంభించారు హోరా హోరీగా సాగిన పోటీలలో మొదటి బహుమతి నేరెళ్ల నరేష్ గౌడ్ (వెనుగుమట్ల) గెలుచుకోగా, దాత ఆకుల తిరుపతి రూ. 20 వేల నగదు బహుమతి అందజేశారు. రెండవ బహుమతి అగ్గిమల్లన్న స్వామి (అగ్గిమల్ల) గెలుపొందగా చిరుత ఉత్తరయ్య రూ. పది వేల బహుమతి ప్రదానం చేశారు. మూడవ బహుమతి ఓడ్నాల మారుతి (చిర్రకుంట) గెలుచుకోగా, ఉపసర్పంచ్ ఒరగంటి మల్లేష్ రూ. ఐదు వేల నగదు బహుమతి అందజేశారు. విజేతలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగదు బహుమతులను ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రేగొండ సత్యనారాయణ, సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్, ఉప సర్పంచ్ ఒరగంటి మల్లేష్, పుట్టపాక సత్యం, బోనాల రత్నయ్య, పొన్నం స్వామిగౌడ్, మైధం తిరుపతి, బోనాల లక్ష్మీకాంతం, గోళ్ళ శ్రీనివాస్, నర్సింగోజు లక్ష్మీకాంతం, గోళ్ళ శేఖర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ రాధాకృష్ణను సన్మానించిన ఏఎంసీ మాజీ చైర్మన్ గుండెటి

ఓదెల, ప్రభాతవార్త:

స్వర్గీయ పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఆశయం నెరవేర్చటానికి వారి వారసునికి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవి అందించిన ఘనత స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావుకే దక్కిందని తెలంగాణ ఉద్యమకారుల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు మంగళవారం సుల్తానాబాద్ మున్సిపాలిటీ చైర్మన్గా ఎన్నికైన బిరుదు రాధాకృష్ణను గుండేటి ఐలయ్య యాదవ్ తన మిత్ర బృందం తో కలిసి సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ బిడ్డగా బలహీన వర్గాల నేత బిరుదు రాజమల్లు ద్వారా బీసీల అభ్యున్నతికి బాటలు వేసిన ఘనత బీసీ సమాజానికి దక్కిందని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్దపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పాటు అందించిన బిరుదు రాజమల్లు మరణానంతరం స్థానిక ఎమ్మెల్యే విజయరామరావు ఆయన కుటుంబానికి అండగా ఉంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి రాజమల్లు వారసునికి చైర్మన్ పదవిని అందించడం ఎంతో గొప్పతనమని బీసీలకు న్యాయం చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు కు బీసీ సమాజం రుణపడి ఉంటుందని ఆయన అన్నారు ఆయనతోపాటు నాయకులు అశోక్ పటేల్ కలీం తదితరులు ఉన్నారు.



# ధర్మపురి వార్త

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఈనెల 19న సమీక్ష సమావేశం

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 27 నుండి, మార్చ్ 11 వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తుండగా, అందుకు అవసరమైన ఏర్పాట్ల కోసం ఈనెల 19న జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చడం జరుగుతుందని దేవస్థానం ఈవో శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మపురిలోని ఓల్డ్ టీటీడీ కళ్యాణ మంటపంలో ఉదయం 11.గం.కు సమావేశం ప్రారంభమవుతుందని, సంబంధిత అధికారులు హాజరుకావాలని ప్రకటనలో సూచించారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త, పెగడపల్లి:



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు గోలి సురేందర్ రెడ్డి, కోరు కంటి రాజేశ్వరరావు, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, బండి వెంకన్న, మాదారపు కరుణాకర్ రావు ఉప్పులంచ లక్ష్మణ్, ఇ నుగండ్ల కరుణాకర్ రెడ్డి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, సాయిని రవి, రాచకొండ ఆనంద్, కాశెట్టి వీరేశం, జానీ పాషా, కుంటాల శ్రీనివాస్, ఇరుగు రాల అజయ్, బొమ్మెన స్వామి, తీర్మాని నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, రవి, నరేష్, రాజశేఖర్ గౌడ్, దావుల దేవయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బి ఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలతో ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని నీటి విషయంలో తెలంగాణ ప్రాంతాలను సస్యశ్యామలంగా మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు లేని ప్రాంతాలకు నీరు అందించడం జరిగిందని, రైతులకు రైతుబంధు ద్వారా ఒక రైతు బాంధవుడిలా కరోనా సమయంలో కూడా రైతుబంధు అందించిన గొప్ప వ్యక్తి అని, రైతులు చనిపోతే వారి ఖాతాల్లోకి 5 లక్షల రూపాయల జమ చేసిన వ్యక్తి అని, ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి రూపంలో వారి రుణాన్ని తీసుకున్న మహనీయుడని, ముస్లింలకు షాదీ ముబారక్ వంటి అనేక పనులు చేసిన ఏకైక ముఖ్యమంత్రి అని అన్నారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష ఆయా గ్రామాల బి ఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# నిబంధనల ప్రకారం పంచాయతీ పాలన కొనసాగాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



నిబంధనల ప్రకారం పంచాయతీ పాలన కొనసాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో. పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పంచాయతీలలో 3వ విద్యుత్ వైర్ లేకుండా ఇబ్బంది పడుతున్న ప్రాంతాల జాబితాను అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామానికి తప్పనిసరిగా 3వ విద్యుత్ వైర్ ను విద్యుత్ శాఖ ద్వారా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరగడానికి వీలు లేదని, నిర్మాణ దశలోనే అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తూ వాటిని ఆపివేయాలని , అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించ వద్దని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ పాలనలో సర్పంచ్ లను భాగస్వామ్యం చేయాలని, మండల పంచాయతీ అధికారులు రెగ్యులర్గా పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ లను పూర్తి స్థాయిలో తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌తో రైతులకు శాపం

- పట్టాలేని రైతులకు అందని యూరియా
- యాప్ ద్వారా యూరియా విధానం ను రద్దు చేయాలి

ప్రభాతవార్త కోనరావుపేట:

వరి పొలాలకు లక్షలాది ఎకరాలకు యూరియా అత్యంత అవసరం వుందని చిన్న సన్నకారు రైతులకు, పెద్దరైతుకు తేడా లేకుండా యూరియా అవసరం అందరికిఉందన్నారు. కాని వ్యవసాయ శాఖ యూరియా సప్లై చేసే విషయంలో ఈ యాప్ ను ఓపెన్ చేసి రైతులు బుక్ చేసుకోవాలీ 24 గంటల లోపు బుక్ చేసుకున్న రైతులు మాత్రమే యూరియా అందజేస్తారు 24 గంటలు దాటితే యూరియా రాదు మళ్ళీ బుక్ చేసుకోవాలి లేకపోతే యూరియా ఉండదని సూచిస్తున్నారూ, ఈ రకమైన విధానం రైతులకు అగ్ని పరీక్షగా ఉందన్నారు. చదువురాని చాలమంది రైతాలు స్మార్ట్.ఫోన్ లేక ఇబ్బందులు పడుతూ యాప్ ను ఓపెన్ చేసుకోవడం చాలా కష్టతరంగవుందని, చాలా మంది రైతులకు అవసరానికి యూరియా కట్టలు తీసుకోలేక చాలా ఇబ్బందులు పడ్తున్నారని పేర్కొన్నారు. మండలంలోని వట్టిమల్ల గ్రామంలో 211 సర్వే నెంబర్ లో సుమారు వందల ఎకరాల భూమి గిరిజనులు గత కొన్ని ఏళ్లగా సాగు చేసుకుంటున్నారు వారికి యూరియా తీసుకోవాలంటే పట్టా భూములు లేక యాప్ లోరాక ఇబ్బంది పడుతున్నారు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారుల దగ్గరికి వెళ్తే వారు మీ సర్పంచ్ నుండి ధ్రువీకరణ తీసుకొని వస్తే మీకు యూరియా బుక్ చేస్తానని చెప్తున్నారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలాల వారిగా గతంలో లాగా కూపన్ల రూపంలో గానీ, షాప్ ల ద్వారా గానీ యూరియాను సప్లై చెయ్యాలనీ, అలా కానీ పక్షంలో రైతాంగానికి తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన వారవుతారనీ, తక్షణమే ఎటువంటి యాప్ లతోసంబంధంలేకుండా రైతులకు యూరియా సప్లైచేయాలని రైతులు కోరుతున్నారు యాప్ ద్వారా కాకుండ మండల కేంద్రాల ద్వారా యూరియా అందించడం ద్వారా చిన్న రైతులకు మేలు జరుగుతుందన్నారు.

### సాగులో ఉన్న రైతులకు యూరియా అందించాలి

**-లకావత్ రాములు, రైతు వట్టిమల్ల**



గత 50 సంవత్సరాల నుండి సర్వేనెంబర్ 211 లో భూమి సాగు చేసుకుంటున్నాము గతంలో సొసైటీ వాళ్ళు మా ఊరికి యూరియా పంపేవారు కానీ ఇప్పుడు యాప్‌లో నమోదు చేసుకుంటేనే యూరియా అని అంటున్నారు మా పట్టాలు లేని రైతులకు ఇబ్బంది గురిచేస్తున్నారు మీ సర్పంచి దగ్గర ధ్రువీకరణ తీసుకొస్తేనే యాప్ లో బుక్ చేసుకుంటామని వ్యవసాయ అధికారులు అంటున్నారు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేయాలని కోరుతున్నాదు

# దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు కేసీఆర్

- కొండగట్టులో కెసిఆర్ జన్మ దినం సందర్భంగా ప్రత్యేక పూజలు
- కేకు కత్తిరించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

మల్యాల /ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే 10 ఏళ్లలో ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు కేసీఆర్ అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు, బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మ దినం సందర్భంగా మంగళవారం ఆయన మండల బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపారు, కెసిఆర్ పాలన లో ప్రజా, రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేసిందని, దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు తెచ్చి చరిత్ర సృష్టించిన వ్యక్తి కెసిఆర్ మాత్రమేనని అన్నారు, కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా అంజన్నను కోరుకున్నారు, అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి బర్త్ కేకును కత్తిరించి సంబరాలను నిర్వహించుకున్నారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీలత, మాజీ సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు, సాగర్ రావు, అనిల్ రెడ్డి, నాయకులు గడ్డం రాజేశం, దొంతర వేనీ శేఖర్, అరుణ్, రియాజ్, హజార్, బెజ్జంకి చిన్న దుర్గయ్య, మల్లేశం గౌడ్, రవి వర్మ, దశరథం, పోతరాజు శ్రీనివాస్, పుష్పలత, త్రి నాథ్, నగేష్, రాజన్న, గంగాధర్, రమేష్, నవీన్ పాల్గొన్నారు.

# పుష్కరాల ఏర్పాట్ల కోసం సరైన ప్రణాళికలు ఏర్పాటు చేయాలి

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రంలో 2027 సం.లో నిర్వహించనున్న పుష్కరాలకు లక్షలాదిమంది తరలివస్తారని,అందుకు కావలసిన ఏర్పాట్ల కోసం సరైన ప్రణాళికలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలో పుష్కరాలు నిర్వహించనున్నందున అందుకు సంబంధించి ఏర్పాట్ల పరిశీలన కోసం ధర్మపురి గోదావరి తీరంతో పాటు మండలంలోని రాయపట్నం గ్రామంలోని గోదావరి తీరాన గల పుష్కర ఘాట్లను మంగళవారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించి, వివిధ అంశాలపై అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్ల కోసం శాశ్వతమైన మౌలిక వసతులు, రోడ్లు, విద్యుత్ సౌకర్యంతో పాటు ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గోదావరి తీరం వెంట పుష్కర ఘాట్లను నిర్మించాలని, రోజుకు రెండు లక్షల మంది భక్తులు తరలివచ్చిన సైతం వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరిపడా ఏర్పాట్లను కల్పించాలని ఆదేశించారు. భక్తులు స్నానాలు ఆచరించడంతో పాటు, మంచినీటి సౌకర్యం, వాహనాల పార్కింగ్,ఇతర సౌకర్యాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. పుష్కరాల నిర్వహణ కోసం పర్యాటక, పోలీస్, వైద్య ఆరోగ్య, నీటిపారుదల, దేవాదాయ, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్, ఆర్డీవో మధుసూదన్, తహశీల్దార్ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ రాజన్న జాతర విజయవంతం

- ఈవో రమాదేవికి ఘన సన్మానం



**వేములవాడ, ప్రభాతవార్త:**వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర అత్యంత వైభవంగా ముగిసింది. లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసిన ఆలయ ఈవో ఎల్.రమాదేవిని ఆలయ ఉద్యోగులు కందువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. జాతర విజయవంతం కావడానికి సహకరించిన జాతర చైర్‌పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్‌కి, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతేకి, వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ఉద్యోగులతో పాటు ఔట్‌సోర్సింగ్, హౌస్‌కీపింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది అందరూ అంకితభావంతో, సమన్వయంతో పనిచేయడం వల్లే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించగలిగామని ఆమె కొనియాడారు.

# ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వివిధ రకాల అత్యాధునిక వైద్య చికిత్సలను ప్రజలందరూ పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రిని, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంటి శస్త్ర చికిత్స విభాగంలో 24 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఫాకో' యంత్రం పనితీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కంటి ఆపరేషన్లను అత్యంత ఆధునిక పద్ధతుల్లో, విజయవంతంగా నిర్వహించేందుకు ఈ యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని, జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సౌకర్యాన్ని కల్పించామని ఆయన తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో అందుతున్న ఇతర సేవలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా ఆసుపత్రిలో ప్రస్తుతం యూరాలజీ, లాప్రోస్కోపిక్ సర్జరీ, హిస్టరెక్టమీ, డెలివరీలు, టిఫా స్కానింగ్, రూట్ కెనాల్, నవజాత శిశు సంరక్షణ కేంద్రం, ఆర్థో మరియు ఆర్థ్రోస్కోపిక్ సర్జరీలు, 2డి ఎకో, డయాలసిస్ మరియు టిహబ్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, కంటి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సబిహా, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు





**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్ల కనకయ్య యాదవ్, సంకేండ్ల లక్ష్మి నర్సయ్య, పూరెల్ల గంగయ్య, కొండపల్లి కృష్ణమూర్తి, కల్లేపల్లి అంజయ్య, మద్దెల నరేష్, వార్డు సభ్యులు కల్లేపల్లి పోశాలు, ఆషాడ సంపత్, కల్లేపల్లి లచ్చయ్య, మాజీ ఎంపిటిసి కత్తెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లిలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

సారంగాపూర్ ప్రభాత వార్త:

మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భూక్యా సంతోష్, పంపర్తి రంజిత్, సాంబారి గంగాధర్, మ్యాకల జలమ్, బుతాగడ్డ అంజి, మేసు బీమానర్స్, ఏలేటి లింగారెడ్డి, ఏలేటి మనోహర్ రెడ్డి గుమ్మడి సతీష్, పంపర్తి శేఖర్, కుంటాల శేఖర్, కుంటల ఇందయ్య, జక్కుల నరేష్, బర్ల గంగాధర్, సిలివేరి రమేష్, పుట్ట శేఖర్, మ్యాకల గంగాధర్, కనుక రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు విడిచి వెళ్లేవారు జాగ్రత్త

పెద్దపల్లి రూరల్ ఎస్.ఐ బుద్దె మల్లేష్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండల పరిధిలోని ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి రూరల్ ఎస్.ఐ బుద్దె మల్లేష్ సూచించారు. గ్రామాల్లో దొంగతనాల నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు యంత్రాంగం విస్తృత ప్రచారం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ విలువైన బంగారు ఆభరణాలను, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని లేదా తమ వెంట తీసుకెళ్లాలని కోరారు. ముఖ్యంగా ఊరికి వెళ్లేవారు ఆ సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్‌లో ముందస్తుగా తెలియజేయాలని, దీనివల్ల సదరు ప్రాంతాల్లో గస్తీని పెంచే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కాలనీలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే డైల్ 100కు గానీ, లేదా పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లు 8712659486, 8712656507లకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే నేరరహిత సమాజాన్ని నిర్మించవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ భద్రతా సూచనలను పాటించాలని ఎస్.ఐ మల్లేష్ విజ్ఞప్తి చేశారు.

## జేడీ మల్లంపల్లిలో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** జేడీ మల్లంపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సర్పంచులు ఆకుల మల్లేష్, కార్తీక్, ప్రస్తుత వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని, ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఈ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమం చివరలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.

## రైతులకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రైతులకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో. వ్యవసాయ శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎరువుల బుకింగ్ యాప్ ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉంచాలని, అవసరానికి మించి అధికంగా యూరియా వాడకుండా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రైతు బీమా పథకం కింద అర్హులైన రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతు బీమా కింద రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు ఏ కారణం చేత మరణించినప్పటికీ వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా సొమ్ము వెంటనే అందుతుందని, ఈ పథకం అమలులో ఎటువంటి నిర్లక్ష్యం వహించ వద్దని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రైతు నమోదు కార్యక్రమం (ఫార్మర్ రిజిస్టర్) క్రింద ప్రతి రైతు తప్పనిసరిగా రిజిస్టర్ అయ్యే విధంగా చూడాలని, ఈ ప్రక్రియలో ఏదైనా రైతు పేరు నమోదు కాని పక్షంలో వారికి పీఎం కిసాన్ సమాన్ నిధి సంబంధించిన కేంద్ర ప్రభుత్వం అందించే సహాయం అందకుండా పోతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలు మన రైతులకు తప్పనిసరిగా చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు.

ఓదెల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం వేడుకలను మంగళవారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ ల ఆధ్వర్యంలో ఓదెల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో అలాగే ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ సన్నిధిలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని ఒక పండగ వాతావరణంలో జరుపుకోవడం జరిగిందని ఇలాంటి జన్మదినం వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న ఎన్నికలలో మాొసారి ముఖ్యమంత్రిగా కావాలని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని వేడుకున్నామని తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందేలా చేసిన ఘనత కెసిఆర్ కె దక్కిందని అన్నారు కెసిఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేయాలని భగవంతుని కోరినారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి ఓదెల గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ గోపరపల్లి సర్పంచ్ రవి, శాన గ్గొంద సర్పంచ్ జీల రాజు, హరిపురం సర్పంచ్ గ్యారవేణి విజయనాగరాజ్ మాజీ సర్పంచ్ లు ఆరెల్లి మొండయ్య, ఎల్ల స్వామి, యూత్ మండల అధ్యక్షులు మ్యాడగొని శ్రీకాంత్ గౌడ్ ఓదెల గ్రామ అధ్యక్షుడు పోలోజు రమేష్ ఎఎంసి మాజీ డైరెక్టర్లు బోడకుంట నరేష్ బుద్దె కుమార్ టిఆర్ఎస్ నాయకులు బుద్దె పోశెట్టి, తీర్థాల కుమార్, రౌతు జలపతి ,చింతం వెంకటస్వామి, మొగిలి, గోషిక లింగమూర్తి తో పాటు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఓసీలలో పేదలు అష్ట కష్టాలు

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలి

జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలి

ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్ రెడ్డి

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:** ఓసీలలో పేదలు అష్ట కష్టాలు పడుతున్నారని, ఓసి ల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేయడానికిగాను జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న, వంచ లక్ష్మీ నర్సింహారెడ్డి లు డిమాండ్ చేశారు. మంగళవారం ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య నాయకులతో కలిసి కిషన్ రెడ్డి, రాజన్న, లక్ష్మీ నర్సింహారెడ్డి లు జగిత్యాలలో విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా కిషన్ రెడ్డి, రాజన్న, లక్ష్మీ నర్సింహారెడ్డి లు దేశవ్యాప్తంగా ఓసిల స్థితి గతులను అధ్యయనం చేసి జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. అగ్రవర్ణాల్లోని ఆర్థికంగా వెనుక బడి ఉన్నప్పటికీ రిజర్వేషన్లు లేని కారణంగా అటు సంక్షేమ పథకాల ఫలాలు, ఇటు రాజకీయ పదవులు పొందలేక పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## జగిత్యాల పరిస్థితులపై కాంగ్రెస్ అధిష్టానం ఆరా

జగిత్యాల జీవన్ రెడ్డికి అధిష్టానం పిలుపు

ఢిల్లీకి రావాలని ఏఐసిసి కార్యదర్శి వేణుగోపాల్ ఫోన్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పరిస్థితులపై కాంగ్రెస్ అధిష్టానం ఆరా తీస్తూ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డికి ఢిల్లీ రావాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపునిచ్చారు. జగిత్యాలలో జరుగుతున్న తాజా పరిణామాలపై చర్చించేందుకు జీవన్ రెడ్డిని వెంటనే ఢిల్లీకి రావాలని ఏఐసిసి కార్యదర్శి కే సి వేణుగోపాల్ మంగళవారం జీవన్ రెడ్డికి ఫోన్ చేయడంతో ఆయన జగిత్యాల నుండి హుటాహుటిన హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. అక్కనుండి జీవన్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. జగిత్యాలలో బీఆర్ ఎస్ నుండి ఎమ్మెల్యే గా గెలిచినా సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటినుండి ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు, జీవన్ రెడ్డి కి పార్టీలో, మున్సిపల్ కౌన్సిలర్ టికెట్ల విషయంలో తీరని అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే పై మండిపడుతూ వస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా బీ ఆర్ ఎస్ కార్యకర్తలకే ఎమ్మెల్యే కాంగ్రెస్ టికెట్లు ఇప్పించుకున్నారని జీవన్ రెడ్డి వర్గీయులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడారు. జగిత్యాల మున్సిపల్ లో 50 వార్డులుండగా జీవన్ రెడ్డి కి కేవలం 15 స్థానాలు కేటాయించి, ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి 35 సీట్లు ఇవ్వడం పట్ల జీవన్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానంపై విమర్శలు గుప్పించారు. జీవన్ రెడ్డి 9 మంది కాంగ్రెస్ నుండి మరో 9 మంది స్వతంత్రులను కౌన్సిలర్లుగా తన అనుచరులను కష్టపడి గెలిపించుకున్న చైర్మన్ పదవి ఎమ్మెల్యే వర్గానికి ఇవ్వడంతో ఎమ్మెల్యే తో నాకు పార్టీలో ముప్పు తప్పదని, నాకు పార్టీలో 40 ఏళ్లకు పైగా పని చేస్తున్న ఎమ్మెల్యే చేరికతో నా కార్యకర్తలకు తీరని అన్యాయం జరుగుతుందని ఇంకా ఎన్నేళ్లు భరిస్తూ ఉండాలని మరోసారి అధిష్టానంపై జీవన్ రెడ్డి రెండు రోజుల క్రితం ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో అధిష్టానం తాజా పరిస్థితులపై చర్చించేందుకు ఢిల్లీకి రావాలని పిలుపురావడంతో తాడో.. పేడో తెల్చుకునేందుకు జీవన్ రెడ్డి సిద్దమై ఢిల్లీకి వెళ్లడంతో పార్టీ వర్గాల్లో ఆసక్తిని రెకత్తిస్తోంది.

## సీనియర్ సిటిజెన్స్ సమాజానికి మార్గదర్శకులు

జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

సీనియర్ సిటిజెన్లు, పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయిన సమిండ్ల వాణి శ్రీనివాస్ దంపతులను మంగళవారం వారి స్వగృహం లో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి పుష్ప గుచ్చాలు అందించి, మెమంటోలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమిండ్ల వాణి మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ వయో వృద్ధులకు చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, పెన్షనర్ల కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, నాయకులు పి. అశోక్ రావు, వి. ప్రకాష్ రావు, కే. సత్యనారాయణ, కే. ఆంజనేయులు, బాలయ్య, ఎం. డి. యాకూబ్, సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఇక్బాల్, జాఫర్, బొల్లం విజయ్, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భక్తి - సేవ - సమర్పణకు ప్రతీకగా అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ

కోరుట్ల, ప్రభాతవార్త :

సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని కోరుట్ల లోని మాదాపూర్ కాలనీ వద్ద గల శ్రీ హనుమాన్ దేవాలయం ముందర నిర్వహించిన అన్నప్రసాద వితరణ సేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తుల ఆశీస్సులతో, దాతల సహకారంతో అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సుమారు 800 మందికి పైగా భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. అన్నదానం యొక్క మహత్తును చాటేలా ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి ముందు స్థానిక శ్రీ హనుమాన్ దేవాలయంలో అర్చక దంపతులు శ్రీ దివాకర్ శర్మ శ్రీమతి పూర్ణిమ దంపతులు వైదిక నిర్వహణలో గోపూజ మరియు అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ మాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ జరిగింది. "ఎవరూ ఆకలితో ఉండకూడదు" అనే సేవా సంకల్పంతో అమావాస్య రోజు న పితృ దేవతల తృప్తి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం, సమాజంలో సేవాభావాన్ని మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు. అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల ముఖాల్లో కనిపించిన సంతృప్తి ఈ కార్యక్రమం యొక్క నిజమైన విజయంగా నిలిచిందన్నారు.

## బేతిగల్ లో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...

వీణవంక, ప్రభాత వార్త:

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారం వీణవంక



మండలంలోని బేతిగల్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన మావునూరి స్వప్న, సరోజనలు గత కొన్ని నెలల క్రితం అనారోగ్యం పాలై చికిత్స పొందగా, ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా పై ఇద్దరికి 37 వేల రూపాయలు మంజూరు కాగా మంగళవారం ఆ చెక్కులను ఆ గ్రామ బిఆర్ఎస్ నేత చిలువేరు విజయ్ బాధితులకు అందజేశారు. ఆయన వెంట రాజేష్, అఖిల్, ప్రశాంత్, రంజీత్ లు ఉన్నారు.

## భక్తులకు ప్లేట్ల పంపిణీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అమావాస్య అన్న ప్రసాద వితరణకు హాజరయ్యే భక్తులకు స్టీల్ ప్లేట్లను మంగళవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గంగిశెట్టి జగదీశ్వర్, దేవస్థానము చైర్మన్ కస్తూరి నరేంద్ర చారి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మునిగంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన శ్రీ వాగ్దేవి విద్యార్థులు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ మొదటి సెమిస్టరు పరీక్ష ఫలితాలలో హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి రికార్డు సృష్టించారు. ఎంపిసిఎస్ లో షబానా (9.28), అయిలబోయిన పూజిత బీకాం (8.64), అన్నోజు చందన ఎంపిసిఎస్ (8.88), బాణాల వైష్ణవి బీకాం (8.44), తంగేళ్ల వైష్ణవి బీకాం (8.44), తమ్మలి శ్వేత బీకాం (8.32), ఎడ్ల సిరి బిజెడ్సి (8.32), పర్లపెల్లి అమృత వర్షిని బిజెడ్సి (8.32), మరుపాక మౌనిక ఎంపిసిఎస్ (8.16) లు ఉన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు కళాశాల స్థాయిలోనే కాకుండా యూనివర్సిటి స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం చాలా గర్వకారణం అని అన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బొక్కల ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యాయులు కొలిపాక రమేష్, బోరగాల సంపత్, మేకల నవీన్, రామరాపు భద్రయ్య, సురేష్, వెంకటేష్, శ్రీనివాస్, స్వప్న, ప్రియాంక లను అభినందించారు.



## హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని కి ఘన సన్మానం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని మున్సిపాలిటీ నూతన చైర్మన్ రొంటాల సుహాసిని ని జామే మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్ మెంట్ కమిటి, బిసి ఆజాది ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో వేరువేరుగా ఘనంగా సన్మానించారు.



ఆమెకు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఆమె పదవీ కాలంలో హుజురాబాద్ మున్సిపాలిటీ మంచి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జామే మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ అబ్దుల్ అజీమ్, మహమ్మద్ మురద్ హుస్సేన్, మిర్జా ఇమ్రాన్, బిగ్ ఆబిద్ జుబేర్ సల్మాన, కాంగ్రెస్ నాయకులు బండ నవీన్, అబ్దుల్ హలీం, బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు సందెల వెంకన్న, నాయకులు ఇప్పకాయల సాగర్, పంజాల తిరుపతి గౌడ్, నడిగోటి రమేష్, మమునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, కొత్తూరి జీవన్, చిట్యాల భాను, ములుగు సతీష్, కందుకూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కెసిఆర్) 72వ జన్మదిన వేడుకలు మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పల్లె మీద చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ..తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత కెసిఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పాత్రను స్మరించుకుంటూ, ఆయన నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, రైతు సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని గుర్తుచేశారు. రానున్న రోజులలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారనీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు, సర్పంచ్ లు పడాల సత్యనారాయణ గౌడ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పార్నంది కిషన్, పార్టీ నాయకులు, శాతరాజు యాదగిరి, పిట్టల మధు, అడప శ్రీనివాస్, పొన్నం మల్లయ్య, కోట శ్రీశైలం, గుర్రం కిరణ్ గౌడ్, పుల్లూరి శ్రీనివాస్, మర్రి కొండయ్య, రామంచ గోపాల్ రెడ్డి, గట్టు శ్రీధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగు నూర్ చౌరస్తాలో మంగళవారం మాజీ ముఖ్య మంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్ర



శేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడు తూ..తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మళ్లీ కేసీఆర్ తిరిగి సీఎం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొ రేటర్ కాల్వ మల్లేశం, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం, పార్టీ మండల అధ్య క్షులు రావుల రమేష్, డివిజన్ పార్టీ అధ్యక్షులు సల్ల మహేందర్, ద్యాన కమలాకర్ తో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో కెసిఆర్ జన్మదిన వేడుక

గూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించారు. ఈ మేరకు చంద్రుగూడెంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎండి కాసిం, సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, జలగం సంపత్ రావు, బానోతు నరసింహనాయక్, కాల్సాని వేణు మాధవరెడ్డి, బెజ్జం రమేష్, భూక్యా చందర్, ఎండి రహీం, భూక్యా సురేష్, వల్లెపు శ్రీను, ఎదునూరి వెంకన్న, చీదురు వెంకన్న, నూకల అశోక్, బానోతు విజయ్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు బొడిగం చంద్రరెడ్డి ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉక్కు సంకల్పం కలిగిన ఆ ఒక్కడే కేసీఆర్ ఉద్యమాల తెలంగాణను పదేళ్లలోనే ఉజ్వల తెలంగాణగా మార్చి, దేశానికే తలమానికంగా నిలిపిన ధీరుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. పదేండ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం నుండి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల పాలిట వరంగా మారిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, సిద్ధిరాంరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, గంధమల్ల నరేందర్, అల్వాల ఎల్లయ్య, అజీమ్, కర్నాల వేణు, గంధమల్ల మహేష్, చింతల వెంకటయ్య, దేవరకొండ మల్లేశం, బొమ్మెన ఆంజనేయులు, మహేందర్ రెడ్డి, ఎద్దు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములను రక్షించండి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

అసైన్డ్ భూములు అన్యాక్రంతం అవుతున్నాయని వాటిని రక్షించాలని బచ్చన్నపేట తహసీల్దారుకు బచ్చన్నపేట వాసులు ఫిర్యాదు చేశారు. బచ్చన్నపేట మండలంలోని చిన్నరామచర్ల గ్రామం శివారులో సర్వే నెంబర్ 174లో అసైన్డ్ భూమి బచ్చన్నపేట మండలకేంద్రంలోని రాజీవ్ రహదారి అనుకొని ఉంటుంది. భూముల రెట్లు పెరగడంతో కొందరు వాటిపై కన్నువేసి అన్యాక్రంతం చేస్తున్నారని ఆరోపిస్తూ బచ్చన్నపేట గ్రామానికి చెందిన కర్రె ప్రకాష్, కర్రే రామయ్య బచ్చన్నపేట తహసీల్దారు హుస్సేన్‌కు పిర్యాదు చేశారు. అసైన్డ్ భూములను అన్యాక్రంతం కాకుండా చూడలాని ఈసందర్భంగా వారు కోరారు.